707520

భారతి మాసపత్రిక
కవితలు. వ్యాసాలు. నాట్య చర్చలతోపాటు కథలు. సిరియల్సు కూడ భారతి మాసపత్రికలో చదవండి.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 231 - Licenced to post without prepayment — హైదరాబాదు - గురువారం - 28-11-1985 సంవత్సరం - 72 - సంచిక: 236 - పుటలు: 8 - వెల: 70 పైసలు ★ HYDERABAD EDITION

అమృతాంజనము
ఒళ్ళు నొప్పులను చప్పున తగ్గించే చల్లని మందు

తెలుగుగంగ వివాదంపై

3 రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం: ఆంధ్ర సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27:

రాష్ట్రానికి చెందిన నీటి పారుదల ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వడంలో కేంద్రప్రభుత్వం తీవ్రజాప్యం అవలంబించడంపట్ల ధర్మ. మధ్యతరహా నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కె.జె. కృష్ణమూర్తి తీవ్ర అసంతృప్తివ్యక్తపరిచారు.

ధర్మ. నీటిపారుదల ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా చేపట్టడానికి, వీటి అమలుకు రుణసౌకర్యం ఇవ్వడానికి కేంద్రం నిరాకరించిందనీ, అంతేగాక ఏవేవో చిన్నచిన్నసాకులు చెబుతూ ఈ ప్రాజెక్టులకు అనుమతి గూడా త్వరగా ఇవ్వడం లేదనీ, ఇక రాష్ట్రనీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఏవిధంగా తోడ్పడుతుందో అర్థం కావడం లేదని శ్రీకృష్ణమూర్తి విలేకరులతో అన్నారు.

కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ శంకరానంద్‌తో బోలవరం తెలుగుగంగ, వంశధార, ఏలేరు ప్రాజెక్టుల గూర్చి సవివరంగా గంటన్నర సేపు చర్చలు జరిపామని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టులు నాలుగింటికి కేంద్ర అనుమతి లభించవలసి ఉన్నదనీ, వీటికి సంబంధించి 90 శాతంపైగా వివరాలను రాష్ట్రం పంపడం జరిగిందని చెప్పారు.

తెలుగుగంగ ప్రాజెక్టుకు సంబంధించి కృష్ణా నదిలో మిగులు జలాలు ఉన్నట్లు కేంద్ర జలసంఘం అధికారి అంగీకరిస్తున్నట్లు మొన్నటి సమావేశంలో చెప్పారనీ మిగులు జలాలు ఉన్నట్లు తెలుసుకొన్న తర్వాత ఆ ప్రాజెక్టుకు త్వరగా అనుమతి ఇచ్చే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదని మంత్రిచెప్పారు.

అదే విధంగా తెలుగు గంగ ప్రాజెక్టు విషయంలో తలెత్తిన వివాదం పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర ముఖ్య మంత్రులను కేంద్రంసమావేశపరచడాలి ఆయన అన్నారు.

ఈ మూడు రాష్ట్రాలు చెరొకటయితుడు శతకోటి ఘనపుటడుగుల నీరు ముదాను నగరానికి మందినీటికై కృష్ణా నదిలో ఇవ్వవలసి ఉన్నదనీ, అదిగాక తెలుగుగంగ వదకం వల్ల రాయలసీమలో సేద్యానికి 29 శతకోటి ఘనపుటడుగుల నీరు అవసరమనీ, అయితే ఆ నదిలో 800 శతకోటి ఘనపుటడుగుల మిగులు నీరు వున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పర్కింగు టేబుల్స్ పంపిందని మంత్రి వివరించారు.

అయితే కాలువలో నీటి ప్రవాహశక్తి రిజర్వాయర్లు, నదీగర్భంలో నీటి నిల్వ వుందే శక్తి వగయిరా వివరాలతో మిగులు జలాల పర్కింగ్ టేబుల్స్ ఇవ్వవలసిందిగా మొన్నటి సమావేశంలో కేంద్రం కోరిందనీ, ఆ వివరాలు మూడు వారాలో పంపుతామని మంత్రి చెప్పారు.

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి బదావర్ తీర్పు పరిధిలో వున్నదైనం, అంతర్ రాష్ట్రాల ఒప్పందం, సాంకేతిక వివరాలను కేంద్రానికి సమర్పించడం జరిగిందనీ, కేంద్రం అడగకపోయినా, పరిసరాలు, పరిస్థితులకు సంబంధించిన వివరాలు రేపు పంపుతామని తెలిపారు.

ఇక ఏలేరు ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేసి విశాఖపట్నం కర్మాగారానికి నీరు ఇచ్చేందుకు వీలుగా రూ. 60 కోట్లు కేంద్రాన్ని రుణం అడగ్గా అందుకు కేంద్రం తిరస్కరించిందని అయన చెప్పారు.

వంశధార ప్రాజెక్టు విషయంలో ఉన్న సమస్య పరిష్కారానికి ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సమావేశం జరపమని కేంద్రాన్ని అడగ్గా అది ఉభయులూ తెల్పుకోవాలని కేంద్రమంత్రి అన్నారని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

ఈ ప్రాజెక్టు రెండవదశ అదనపు కాలువ హ్యూనెక్కుల వరదనీరు పోవడానికి అనువుగా రూపొందించాలని ఉభయ రాష్ట్రాలూ అంగీకారానికి వచ్చాయి.

శ్రీ శంకరానంద్ మొన్నటి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఏడవ ప్రణాళికలో పోలవరం ప్రాజెక్టుకు రాష్ట్రం కోటి రూపాయలే కేటాయించిందనీ, ఆ ప్రాజెక్టును ఎలా పూర్తి చేస్తుందని అడిగారని. అయితే అది టోకెన్ మొత్తమని ఆ ప్రాజెక్టుకు అనుమతి ఇస్తే హెచ్చు నిధులు కేటాయిస్తామని కాను చెప్పాని మంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం తెలుగుగంగ ప్రాజెక్టుకు హెచ్చు నిధులు కేటాయిస్తోంది గనుక ఆ ప్రాజెక్టుకు ఎందుకు అనుమతి ఇవ్వరని విలేకరులు కేంద్ర మంత్రిని అడిగిన ప్రశ్నకు అయన సమాధానం దాటవేశారని శ్రీ కృష్ణమూర్తి చెప్పారు.

కామన్వెల్తు బృందం రాకకు దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుమతి

వైరోట్, నవంబరు 27:

దక్షిణాఫ్రికా ప్రపంచ దేశాల వర్ణవివక్షకు వ్యతిరేకంగా కామన్వెల్తు సంఘం సభ్యులను తాము రానిస్తామని ప్రకటించింది.

సంఘ సభ్యుల జాబితాను దక్షిణాఫ్రికా ప్రభుత్వానికి అందజేసిన రెండు రోజులకు ఈ ప్రకటన వెలువడింది.

కామన్వెల్తు బృందం సభ్యులకు నిజంగా తమ దేశంలోని పరిస్థితిని గురించి తెలుసుకోవాలన్న ఆ వ్యక్తి ఉన్నట్లయితే వారిని రానివ్వకుండా దాటవలసింది ఏమీ లేదని విదేశాంగ మంత్రి శ్రీ డోర్ అన్నారు.

కామన్వెల్తు బృందంలో భారత్ కూడా ఉన్నది. కిందటి నెల బహామాస్‌లో జరిగిన కామన్వెల్తు అధినాయక సమావేశంలో దీనిని ఏర్పాటు చేశారు. దాని విదక్షణను రూపుమాపే రాజ్యాంగ పరమైన మార్పులు తీసుకొని రావడానికి ఈ సమావేశం దక్షిణాఫ్రికాకు అదు నెలలు గడువు ఇచ్చింది.

అస్సాం ఎన్నికలలో 1248 మంది పోటీ

గౌహతి, నవంబరు 27:

అస్సాంలో డిసెంబరు 16 న జరుగనున్న ఎన్నికలలో 126 శాసన సభ, 14 లోక్‌సభ స్థానాలకు 1,248 మంది పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసు (ఐ) పార్టీ అన్నిస్థానాలకు పోటీ చేస్తుండగా కొత్తగా ఏర్పడిన అస్సాం గణపరిషత్తు 109 శాసన సభ, 10 లోక్‌సభ స్థానాలకు పోటీ చేస్తోంది. రెండు పార్టీలలోను తిరుగుబాటు అభ్యర్థులు రంగంలో వున్నారు.

లోక్‌సభ 14 స్థానాలకు రెండు నామినేషన్లు తిరస్కరించగా, 16 మంది ఉపసంహరించుకోగా 108 మంది రంగంలో వున్నారు. శాసనసభ 126 స్థానాలకు 58 నామినేషన్లు తిరస్కరణ, 269 మంది ఉపసంహరణల అనంతరం 1462 మంది రంగంలో వున్నారు.

మొత్తం 18,705 పోలింగుబూతులలో 92 వేలమంది ఉద్యోగులు పనిచేయనున్నారు. 71 వేల బాలట్ పెట్టెలు అవసరమవుతాయని 98.2.5 లక్షల మంది ఓటు చేయనున్నారని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ పి.సి.మిశ్రా తెలిపారు.

ఒరిస్సా ప్రతిపక్ష నాయకుల నిర్బంధం

కటక్, నవంబర్ 27:

ఒరిస్సాలో 50 మంది ప్రతిపక్ష నాయకులను, కార్యకర్తలను పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా అదుపులోనికి తీసుకున్నారు.

రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పెంపుదలకు వ్యతిరేకంగా "బంద్" (బహిష్కార బంద్)కు అలుదు ప్రతిపక్షాలు బంద్ పిలుపునిచ్చాయి. ఈ బంద్ గురువారం నాడు రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్నది.

మరిగురు తీవ్రవాదుల నిర్బంధం

వరంగల్లు, నవంబరు 27:

కొండపల్లి సీతారామయ్య వర్గానికి చెందిన పీపుల్స్ వార్ గ్రూపు తీవ్రవాదులు ముగ్గురిని పట్టణ పోలీసులు నిర్బంధించారు. వారి నుండి మూడు నాటు తుపాకులు, ఒక రివాల్వరు స్వాధీనం చేసుకుని వారిని రిమాండుకు పంపారు.

వాతావరణం

హైదరాబాద్, నవంబరు 27:

గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీలు
కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీలు
గాలిలో తేమ 37 శాతం

కలైడోస్కోప్

మా మనవడి అన్నప్రాశనకు కానుక లేవీ తీసుకోవటం లేదు కానీ - పార్టీ విరాళం మాత్రం వసూలు చేస్తున్నాం?



ఢిల్లీలో జరిగిన జాతీయ క్రీడలలో ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ క్రీడాకారిణిగా ఎన్నికైన రేజా షిరాజి, జాస్మిన్ అరాధెనా_ఇరువురూ మహారాష్ట్ర వారే.

తె.దే.ను సరిదిద్దుకోగలం: మార్క్సిస్ట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 27:

తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా ప్రజా సహకారంతో సరిదిద్దగలనన్న విశ్వాసాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) రాష్ట్ర కమిటీ వ్యక్తం చేసింది.

కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ నందూరి ప్రసాదరావు అధ్యక్షతన రాష్ట్ర కమిటీ సమావేశాలు 25-26 తేదీలలో ఇక్కడ జరిగాయి. రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ లావు బాలగంగాధరరావు తీర్మానాలను బహిరంగపరుచు పత్రికా గోష్ఠిలో వివరించారు. తెలుగుదేశం చేపడుతున్న ప్రజావ్యతిరేక చర్యలను ప్రతిఘటిస్తూనే కేంద్రంలో అధికారంలోనున్న ఇందిరాకాంగ్రెస్ తెలుగుదేశాన్ని వ్యతిరేకిస్తున్నంత కాలం ఆ పార్టీని రాజకీయంగా సమర్థిస్తూ ఉంటామని స్పష్టంచేశారు.

ఇందిరా కాంగ్రెస్‌తో పోల్చి చూసినప్పుడు తెలుగు దేశం అంత ప్రమాదకారి కాదన్నది మార్క్సిస్ట్ పార్టీ విశ్వాసమని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా ఇందిరా ధరలు అంధించేందుకు అవసరమయిన కాంగ్రెసేతర పక్షాలతో కలిసి మార్క్సిస్ట్ పార్టీ తన ఆందోళన కొనసాగిస్తుందని అయన చెప్పారు.

పార్టీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు శ్రీ కొరటాల సత్యనారాయణ కూడా గోష్ఠిలో పాల్గొన్నారు.

తె.దే.పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినవాగ్దానాలకు మిత్రపక్షాలు ఆమోదించడానికి అనుగుణంగా తన విధానాలను రూపొందించుకోవాలని మార్క్సిస్ట్ పార్టీ తన తీర్మానంలో కోరింది.

తెలుగుదేశం ప్రభుత్వాన్ని కూల్చడానికి ప్రయత్నిస్తున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రంలో ఉండి అడ్డుపడుతున్న ఇందిరా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిలవవలసిన కర్తవ్యాన్ని పార్టీ గుర్తు చేసింది.

ప్రజలపైఅదనపుభారాలువేసే చర్యలను ప్రతిపాదనలను తెలుగుదేశం ఉపసంహరించుకోవాలని అర్బన్ పోలీసులిచ్చిన ప్రవేశపెట్టే ప్రయత్నాన్ని విరమించుకోవాలని రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులను సరిగ్గా అమలు పరిచేందుకు సరైన అవసరమైన కడువు నివారణ నిధిని పొందేందుకు రైతుకు గిట్టుబాటు ధరలు అందించేందుకు అవసరమయిన చర్యలను వెంటనే తీసుకోవాలని మిత్రపక్షాలకు తెలుపుతూ ప్రజలను సమీకరించి ఇందిరాకాంగ్రెస్ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా నిలబడడం ద్వారానే తెలుగుదేశం ప్రభుత్వం ఆ కొర్కెలను సాధించడంలో తన విద్యుక్త ధర్మాన్ని నిర్వహించగలదని మార్క్సిస్ట్ పార్టీ గుర్తు చేసింది.

కేంద్ర కాంగ్రెసు ప్రభుత్వం వివక్ష చూపిస్తున్నదని, రాష్ట్రంలో కాంగ్రెస్ తెలుగుదేశం ప్రభుత్వాన్ని కూల్చడానికి పలే ప్రయత్నంలో ఉన్నదని రాష్ట్రాల సీమకు కొత్త అన్యాయం జరిగిపోయిందంటూ ప్రాంతీయవాదాన్ని అపార్టీవాయకులు రెచ్చగొడుతున్నారని, ఈ దారిలో ఉద్రిక్తతలు సరిగ్గా కాకుండా ప్రజలు సమైక్యంగా ఉండాలని మార్క్సిస్టుపార్టీ హెచ్చరించింది.

సమగ్రమైన వ్యవసాయ సంస్కరణల చట్టం తీసుకొని వచ్చి అమలు జరపాలని వ్యవసాయ కార్మికులకు బంజరుభూములు ఇవ్వాలని కనీస వేతనాలు అమలు జరపాలని ఇండ్ల స్థలాలు ఇచ్చి గృహనిర్మాణం జరపాలని వ్యవసాయదారులకు, పేదలు ఇబ్బందులకు గురి అయినప్పుడు సరిగ్గా ప్రభుత్వాన్ని ఆందోళనకు సిద్ధపడుతూ మార్క్సిస్టు పార్టీ కోరింది.

స్థానికుల ఉద్యోగాలకు వీలుగా కొత్తశాసనం: అంజయ్య

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27

స్థానికులకు ఉపాధి కల్పించడానికి అటంకంగా తయారైన చట్టాలను సవరిస్తామని కేంద్ర కార్మికశాఖ సహాయ మంత్రి శ్రీ టి. అంజయ్య నేడు తెలిపారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీల ప్రమక్తి లేకుండా స్థానికులను పరిపరి ఉద్యోగాలలో రిక్రూట్ చేసుకోవచ్చునని హైకోర్టు ఇచ్చిన తీర్పుపైన సుప్రీంకోర్టులో అప్పీలు చేస్తామని అయన చెప్పారు.

ఈ ఇబ్బందిని అధిగమించడానికి ఒక శాసనాన్ని తెచ్చే విషయాన్ని పరిశీలించాల్సి వుందనికూడ అయనచెప్పారు.

హైదరాబాద్ నియోజక వర్గంలోని రాయదుర్గం గ్రామంలో పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ అయన ఈ విధంగా చెప్పారు.

కడుపుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఇచ్చిన వివేదికల గురించి ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీతో చర్చించి తగు సహకారం ఇస్తామని అయన చెప్పారు. కొండాపూర్ గ్రామంలో బలహీన వర్గాలవారికి కట్టిన 100 ఇళ్ళను శ్రీ అంజయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 7వ ప్రణాళిక ప్రజల జీవితంలో విప్లవాత్మకమైన మార్పు తేగలదని అన్నారు.

రాష్ట్రాభివృద్ధికి అన్ని పార్టీల వారు కలసి మెలసి పని చేయాలని అయన చెప్పారు. రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మందినీటి కొరతకు పది లక్షల రూపాయలు మంజూరుచేశారని మంచి నీటి కొరత పరిష్కారానికి త్వరగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శాసన సభ్యుడు శ్రీ పి.జనార్దనరెడ్డి అధ్యక్షతవహించారు.

అయా రాష్ట్రాలలో భాషాల పద్ధతి పరిశ్రమలకు, సన్నాహకు గురి అవుతున్న పరిశ్రమలకు అయా ప్రభుత్వాలు చేయూతనివ్వాలని కేంద్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య చెప్పారు.

కార్మిక వర్గాలు, యాజమాన్యాలు పరస్పర సహకారంతో పని చేసినా నాడే సంస్థలు బాగవుతాయని శ్రీ అంజయ్య నేటి మధ్యాహ్నం లింగంపల్లి లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో చెప్పారు. కొన్ని పరిశ్రమలు భాషలో పడటానికి కారణం కొందరు పారిశ్రామికవేత్తలే నని, పరిశ్రమలు పెట్టేందుకు రుణాలు తీసుకున్న కొందరు కొన్నాళ్ళపాటు పరిశ్రమను నడిపి అర్థాంతరంగా మూసి పరిశ్రమ పెడదం కోసమని ఇంకో బోట రుణాలు తీసుకుంటున్నారని అయన పేర్కొంటూ ఈ విధమైన వ్యవహారం పై దర్యాప్తు జరిపేందుకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

పరిశ్రమలు నష్టాలకు గురి అవటం దాదాపుగా ఇలా నష్టాలు రావటానికి బాధ్యులు కార్మికులా. యజమానులా అనే విషయాన్ని పరిశీలించాలని శ్రీ అంజయ్య అన్నారు.

స్వదేశీ సంస్థలకు అర్డర్లు ఇవ్వకుండా బయట సంస్థలకు అర్డర్లు ఇవ్వటంవల్లనే నష్టాలొస్తున్నట్లు మన వ్యవసాయ వస్తోందని అయన పేర్కొంటూ విదేశీ సంస్థలకు ఆర్డర్లు ఇచ్చే ముందు దేశ పరిస్థితినీ, పెరిగిపోయిన నిరుద్యోగాన్ని గూర్చి ఒక్కసారి అవలోకనం చేసికోవాలన్నారు.

ప్రపంచ దేశాలలోని కార్మికుల వేతనాలతో పోల్చి చూస్తే భారతదేశపు కార్మికుడికి అందుతున్న వేతనం చాలా దిగువ స్థాయిలో వుందనీ, వేతనాలు పెరగాలంటే, ఉత్పత్తి కూడ పెరగాలనీ ఉత్పత్తి పెంచేందుకు ప్రతి వొక్కడు కృషి చేయాలని కేంద్ర మంత్రి అన్నారు.

కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని శ్రీ అంజయ్య తెలిపారు.

"కార్మికులల్లా ఇగ ముందు మీద హర్తాళ్లు, స్ట్రైకులు చేయకుండి, మీ ప్రాబ్లమ్స్ ఏమయినా వుంటే యూనియన్ లీడర్‌కి చెప్పాం. లేకపోతే డైరెక్టు నాకు చెప్పండి, ఇంద్రారెడ్డికి చెప్పండి, మేనేజ్‌మెంట్లను సరిచేయటం నాకు మంచిగ తెల్సు... మీకు సరిచేయటం కూడ నాకు తెల్సు" అని శ్రీ అంజయ్య చెప్పగానే సభలోనవ్వులు కురిశాయి.

స్వతహాగా కూడ ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ సైలెట్ కనుక భారతదేశ కీర్తిని సభలో సందర్భాన్ని సూక్ష్మంగా రీపిలెక్టున్నారని అయన పేర్కొన్నారు.

సీపీ జనరులను ఇతర సదుపాయాలను గూర్చి అందజేసిన తర్వాతే బలహీన వర్గాల వారికి గృహాలను కట్టించి ఇవ్వాలని శ్రీ అంజయ్య కొందాపురం గ్రామంలో జరిగిన సభలో అన్నారు. తక్కువ ఖర్చుతో నివాసగృహాలు నిర్మించుకోవాలని ఆయన చెప్పారు.

ఖాళీగా వున్న ప్రభుత్వ స్థలాల్లో పేదలకు పట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించాలనీ, అందుకు అవసరమయిన విధంగా ప్రణాళిక సంఘం మార్గదర్శకాలు తయారు చేయాలని అయన అన్నారు.

కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న "వర్కర్స్ వెల్‌ఫేర్ బోర్డు"కు కేంద్రం అనుమతి మంజూరు చేయాలనీ, కార్మికుల్లో పేరుకుపోయిన నైరాశ్యాన్ని తొలగిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి చెప్పారు.

ఎన్.ఎం.ఆర్.లను పెర్మనెంట్ చేయటానికి పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు రావాలనీ, లేకపోతే కార్మిక చట్టానికి లోబడి వారిపై కఠినత్వం తప్పని చర్యలు తీసుకుంటుందని శ్రీ ఇంద్రారెడ్డి హెచ్చరించారు.

కాంట్రాక్టు లేబర్ విధానాన్ని రద్దుచేసే విషయంలో కేంద్రం సహకారం అందించాలని అయన కోరారు.

సర్వశ్రీ అంజయ్య ఇంద్రారెడ్డి రాయదుర్గ, కొండాపురం, రాజనగర్, మియాపూర్, బాలానగర్, బి.హెచ్.ఇ.ఎల్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. శాసన సభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ సుధీర్ కూడా అ సభల్లో పాల్గొన్నారు.

ఒరిస్సాలో పరిశ్రమల నిర్మాణం

భువనేశ్వర్, నవంబరు 27:

ఒరిస్సాలో పరిశ్రమల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న "వర్కర్స్ వెల్‌ఫేర్ బోర్డు"కు కేంద్రం అనుమతి మంజూరు చేయాలనీ, కార్మికుల్లో పేరుకుపోయిన నైరాశ్యాన్ని తొలగిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ పి. ఇంద్రారెడ్డి చెప్పారు.

ఎన్.ఎం.ఆర్.లను పెర్మనెంట్ చేయటానికి పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు రావాలనీ, లేకపోతే కార్మిక చట్టానికి లోబడి వారిపై కఠినత్వం తప్పని చర్యలు తీసుకుంటుందని శ్రీ ఇంద్రారెడ్డి హెచ్చరించారు.

కాంట్రాక్టు లేబర్ విధానాన్ని రద్దుచేసే విషయంలో కేంద్రం సహకారం అందించాలని అయన కోరారు.

సర్వశ్రీ అంజయ్య ఇంద్రారెడ్డి రాయదుర్గ, కొండాపురం, రాజనగర్, మియాపూర్, బాలానగర్, బి.హెచ్.ఇ.ఎల్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. శాసన సభ్యుడు శ్రీ పి. జనార్దనరెడ్డి. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ సుధీర్ కూడా ఆ సభల్లో పాల్గొన్నారు.

వియత్నాంకు గోధుమలు, 20 కోటి రుణం

హనోయ్, నవంబరు 27:

వియత్నాంకు లక్షటన్నుల గోధుమలు తేలిక చరతలపై రు. 10 కోట్ల ఋణ సహాయం, వడి చెల్లింపు కిమిత్తం మరో రు. 5 కోట్లు ఇవ్వడానికి భారత్ అంగీకరించింది. ఇందుకు ఉభయ దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.

గతంలో భారత్ వియత్నాంకు ఇస్తానన్న 50 వేల టన్నుల గోధుమలకు అదనంగా రెండేళ్ళలో లక్ష టన్నులగోధుమలను భారత్ సమకూర్చుతుంది.

ఉభయ ప్రధానుల సమావేశమైన పిమ్మట భారత అధికార ప్రతినిధి విలేకరులతో మాట్లాడుతూ వియత్నాంలోని జవళి మిల్లులను ఆధునికం చేయడానికి భారత్‌కు ఎగుమతిచేసే కొన్ని వస్తువులను ఉత్పత్తి చేయడానికి వియత్నాంకు సాయపడ్డానికు కూడా భారత్ అంగీకరించినట్లు చెప్పారు. వియత్నాం భారత్‌కు ఎగుమతి చేసే ప్రధాన వస్తువులలో మూడు పామాయిల్, రబ్బరు, తగరం.

రాష్ట్ర సాంకేతిక రంగంలో సహకారం విషయంలో రైల్ అన్వేషణ రంగంలో ఒ.ఎన్.జి.సి., వియత్నాం పెట్రోలియం సంస్థల మధ్య సహకారానికి అంగీకారం కుదిరింది. వియత్నాం తీరంలోని మూడు బ్లాకులను రైల్‌వేక్షణ నిమిత్తం భారత్‌కు అప్పగించారు. ఉత్పత్తిలో వాటాలు పొందే విధంగా యీ సహకారం కొనసాగుతుంది.

ఉభయ పక్షాలు పరిశ్రమ రంగంలో పాంకేతిక శిక్షణ, నిర్వహణా పద్ధతులకు సంబంధించిన సమాచారాన్ని అందజేయడానికి కూడా అంగీకారం కుదిరింది, అంతేకాక వియత్నాం రైల్వే వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కూడా భారత్ అంగీకరించింది.

ఉభయ సంభాషణలు సంతృప్తికరంగా, మైత్రీపూర్వకంగా జరిగినట్లు భారత ప్రధాని శ్రీ రాజీవ్ చెప్పారు. ప్రధాని మంత్రులు ఇద్దరూ అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షించారు. తమ పూర్వీకుల నుంచి ఉమ్మడిగా 1980 నాటికి ఉపసంహరించగలమని వియత్నాం ప్రధాని పునరుద్ఘాటించారు.

నిరాయుధీకరణ: రీగన్‌కు గోర్బచేవ్ విజ్ఞప్తి

మాస్కో, నవంబరు 27:

అణ్వాయుధ నిల్వలను తగ్గించి, ఆయుధ పోటీని విరమించుకొని, క్షిపణుల వ్యతిరేక ఒప్పందాన్ని అమలుచేయటం ద్వారా వాషింగ్టన్‌లో జరుగబోయే శిఖరాగ్ర సమావేశానికి సన్నద్ధం కావాలని రష్యా నాయకుడు శ్రీ గోర్బచేవ్ అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్‌కు సూచించారు.

జెనీవా సమావేశ వరిణామాలను రష్యా సుప్రీం సోవియట్ యెడుట సమీక్షిస్తూ అయన పై విధంగా అన్నారు. అయితే అంతరిక్షాన్ని క్షిపణుల మండలంగా మార్చివేయడానికి అమెరికా కూడా చేపడితే విరమణ పరిమితిని పొడిగించటానికి రష్యా సిద్ధంగా వుందని శ్రీ గోర్బచేవ్ అన్నారు.

ప్రపంచం నాగరికతలు, భూగోళంపై మానవమనుగడ ప్రమాదంలో పడ్డాయని, వాటిని రక్షించుకోవలసిన బాధ్యత వున్నదని అయన చెప్పారు. స్వల్ప ప్రయోజనాలకు అతీతంగా మానవాళి ఎత్తిన వలసిన అవసరం వుందని అయన పేర్కొన్నారు.

స్వర్ణాలయంప్రధానమతాచార్యునిపైహత్యాప్రయత్నం

అమృత్‌సర్, నవంబరు 27:

స్వర్ణదేవాలయం ప్రధానమతాచార్యులు బిందుగురులోను ఒకరయిన జ్ఞాని సాహిబ్ సింగ్‌పై అలయఆవరణలోనే నేటి తెల్లవారుజామునముగ్గురుదుగుర్తు తెలియనివ్యక్తులు హత్యాప్రయత్నం చేశారుకాని విఫలమైంది. అయితే అయన సంరక్షకుడు మరణించారు. మతాచార్యునికి ప్రమాదం లేదని వైద్యులు ప్రకటించారు.

జ్ఞాని సాహిబ్‌సింగ్‌కు కుడిచేయికి, వీపుకుడివైపు రెండుబుల్లెట్లు తగిలాయి. అయనను వెంటనే అమృతసర్ తీసుకు వెళ్లారు.

ఈ సంఘటన తెల్లవారు జామున 4.50 గంటలకుజరిగిందని పోలీసులు చెప్పారు.

అయన వెనుక సైడ్‌గన్‌లో వస్తున్న అంగరక్షకుడు నానక్‌సింగ్ కాల్పులలో అక్కడికక్కడే మరణించారు.

అనుమతిలో పేరిన అనంతరం జ్ఞాని సాహిబ్‌సింగ్ మాట్లాడుతూ, తాము క్షేమంగానే వున్నామని చెప్పారు.

ప్రార్థన జరపడానికి శ్రీ సాహిబ్ సింగ్ వచ్చినప్పుడు అయనపై ఐదు రౌండ్ల రివాల్వర్లతో కాల్పులు జరిపారు. గురుదాసర్ జిల్లాలో యీ సంఘటన జరగడం వేలాది మంది భక్తులు దిగ్భ్రాంతి కలిగింది.

పెర్సరిస్టులే యీ చర్యకు కారకులని భావిస్తున్నారు. రైలులో కాంబ్ ప్రాంతం జరిగిన ఐదు రోజులలో యీ సంఘటన జరిగింది.

జ్ఞానిసాహిబ్ వెంట ఇద్దరు గన్‌మెన్‌లు ఉన్నారనీ, కాని వేలాది మంది భక్తులు గుమి గూడి ఉండడంవల్ల రెండవ గన్‌మెన్ దుండగులపై తిరిగి కాల్పులు జరపలేక పోయి ఉండవచ్చునని అధికార వర్గాలు తెలిపారు.

మతాచార్యునిపై దాడి చేయడానికి ముందే అయన సంరక్షకుడుగా ఉన్న గన్‌మన్ కాక్‌టెయిల్ పైప్ "దర్శి బిధేవరాయ్" మెట్లమీదఉండగానే దుండగులు దాడిచేశారని పోలీసులు చెప్పారు. మతాచార్యుడుమెట్లకు దిగువఅలయ ఆవరణలో ఉన్నారు.

దుండగులు కాల్పులు జరపగానే, శ్రీ సాహిబ్‌సింగ్ సుమారు 15 వేలమంది వరకు ఉన్న వ్యక్తుల వద్దకు పరుగెత్తారు. వివిధ ప్రార్థనలు జరపడానికి వచ్చిన వ్యక్తులు అక్కడ చేరారు.

స్వర్ణ అలయం ఉద్యోగులు అయనను సురక్షితమైన ఒక గదిలోకి చేర్చి, ప్రథమ చికిత్స చేసి, గురుతేజ్ బహదూర్ అమృతసర్‌లోని ఎమర్జన్సీవార్డుకు తీసుకు వెళ్ళారు.

అ అనుపల్లి ప్రాంతంలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేపారు. అయనను ఎవరిని కలిసికోవడం లేదు.

దుండగులను పట్టుకునేందుకు పోలీసులు, భద్రతాదళాలు స్వర్ణ ఆలయం చుట్టూ కాపలా ఉన్నారు. అయితే దుండగులు ఈ భక్తుల సమూహంలో కలిసిపోయారని పోలీసులు చెప్పారు.

ఉన్నత పోలీసు అధికారులు వెంటనే సమావేశం జరిగిన చోటికి వెళ్ళారు.

కాల్పులు జరగగానే అంతా తొక్కిసలాట అయిపోయిందనీ, భక్తులు ఎవరికివారు పరుగెత్తారనీ ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు.

గత ఏడాది జూన్‌లో జరిగిన స్వర్ణ ఆలయంలో సైనికచర్య అనంతరం గత ఎక్టోబర్‌లో అకాలీనాయకులను బైళ్ళనుంచి విడుదల చేసేవరకు సిక్కు వ్యవహారాలను నిర్వహించిన బిందుగురు ప్రధాన మతాచార్యులలో జ్ఞానీసాహిబ్‌సింగ్ ఒకడు. వీరు వ్యవహరిస్తున్న తీరును కొన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938-1972.

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. కార్తికమాస. బ. పాడ్యమి: గురువారం

1985వ సం. నవంబరు 28: గురువారం. బ. పాడ్యమి: రా. 8-36 రోహిణి: సా.5-55 వర్జ్యం: వ. 8-58 మొదలు 10-46 వరకు. వర్జ్యం: రా. 12-08 మొదలు 1-54 వరకు.

1985 వ సం. నవంబరు 29: శుక్రవారం. బ. విదియ రా. 10-44, మృగ రా. 8-32. వర్జ్యం: తె 5-44 మొదలు

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు ధా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ క్రోధననామ సం. కార్తిక బ. పాడ్యమి: గురువారం

చమురు ఉత్పత్తి సమస్యలు

—*—

భారతదేశం త్వరలోనే చమురు లేదా పెట్రోలు ఎగుమతి చేసే దేశాలలో ఒకటి కాగలదని కొందరు అన్నారు. అంటే, పశ్చిమ ఆసియాదేశాలు కొన్నిటివలే ఎగుమతి చేస్తుందని కాదు; ఇక్కడ గిరాకీని మించిన ఉత్పత్తి జరుగుతుందని మాత్రమే నిపుణులు అనుకున్నారు. ఈరకం అంచనాలు సరయినవికావని కేంద్ర సహాయమంత్రి (చమురుశాఖ) శ్రీ నవల్ కిషోర్ శర్మ ఇటీవలే హెచ్చరించారు. 1990 అనంతరం సరఫరా తగ్గవచ్చునని ఆయన అన్నారు. అసలు భారతదేశం ఇప్పటికే అత్యధికంగా చమురు దిగుమతి చేసుకుంటోందని ఆయన వివరించారు. నడుస్తున్న ఏడాది దిగుమతుల విలువ రు.5100కోట్లు మించవచ్చునని ఆయన అన్నారు. 1989-90 నాటికి ఈ దిగుమతుల విలువ రు. 7000 కోట్లు దాకా ఉండవచ్చునని శ్రీ శర్మ అన్నారు. దీనంతటినీ పట్టి చమురు సహజ వాయువుసంస్థ పని చేసే తీరు సంతృప్తికరంగా లేదని భావించరాదని నిపుణులు అంటున్నారు. చమురు, వాయువు అన్వేషణ జూదంవంటిది. అదృష్టం బాగా ఉంటే ఎదురుచూడని ఫలితాలు రాగలవు. అదృష్టం బాగా లేకపోతే అన్వేషణ అసలే ఫలించక పోవచ్చు. అయితే, ఏడవపంచవర్ష ప్రణాళికలో చ. స. వా. సం. వారు రు. 17609 కోట్లు అడిగితే ప్రభుత్వంవారు రు. 8856 కోట్లు మాత్రమే వారికి కేటాయించారుట. ఈ కోత వలన అన్వేషణ దెబ్బతినవచ్చునని కొందరు భయపడుతున్నారు. 1989-90 లో దమురుతాలూకు ఉత్పత్తి 450 లక్షల టన్నులు ఉంటుందని అంచనాలు వేసినవారు ఆ అంకెని 290 లక్షలకి తగ్గించి వెయ్యటం గమనించతగిన విషయం. దేశంలో తయారీ తగ్గితే దిగుమతులు పెరుగుతాయి. ఇవి 120-150 లక్షల టన్నుల నుంచి 260 లక్షలటన్నులు కాగలవని అంచనాలు వెయ్యబడుకున్నాయి. ఈ పరిణామాలని దృష్టిలో ఉంచుకునే కేంద్ర ప్రభుత్వంవారు చమురు, వాయువు అన్వేషణ పనులని ఇప్పటికన్నా అధికంగా విదేశీసంస్థలకి అప్పగించటానికి అవకాశాలు కల్పించబోతున్నారని చెప్పబడుతోంది. ఇంతదాకా సముద్రంలోనే ఎక్కువగా తవ్విచూశారు. ఇకమీద భూభాగం మీద కూడా బాగా అన్వేషించి చూస్తారుట.

నిరాశాజనకం

—★—

పోలవరం బరాజిమీద రు. 1500 కోట్లు, తెలుగుగంగ మీద రు. 800 కోట్లు కర్చుకాగలవు కనుక వాటిని కేంద్ర ప్రభుత్వంవారే చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు అభ్యర్థించారు. ఇది వీలుకాదని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ శంకరానంద్ ఒక పత్రికావిలేఖరుల గోష్టిలో ప్రకటించారు. పోలవరం విషయంలో ఇరవయిఎనిమిది సమస్యలు ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వంవారు తెలుపగా రాష్ట్ర ప్రభుత్వంవారు వాటిలో ఇరవయిరెండింటికి సమాధానాలు ఇచ్చినట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి- ఆయనకూడా విలేఖరులగోష్టికి హాజరయ్యారు- అన్నారు. తెలుగుగంగ ప్రాజెక్టు ఇతర రాష్ట్రాలు కొన్నిటికి చెందిన వారి అభ్యంతరాలకి గురి కావటాన్ని గురించి శ్రీ శంకరానంద్ ప్రస్తావించారు. ఆయన మాటలు తెలుగువారికి నిరాశాజనకంగా ఉండితీరుతాయి. వందల వేల కోట్ల మీద వ్యయం చెయ్యాలంటే కేవలం రాష్ట్రప్రభుత్వాల వల్ల కాదు. ఇటువంటి మొత్తాలకి కేంద్ర ప్రభుత్వం సహాయం ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వాలవారు వాస్తవాలని దృష్టిలో ఉంచుకుని మొదటినుంచీ కేంద్రంలో తగిన ఏర్పాటులు జరిగేట్లు చూడాలి.

కేంద్రంలోఅధికారంలో ఉన్నవారిలో తెలుగువారుసయితం ఉంటారు. వీరు తమ రాష్ట్రంకోసం ప్రత్యేకంగా కృషిచెయ్యక తప్పదు. ప్రధానమంత్రి పంజాబ్, అస్సామ్ సమస్యల పరిష్కారంకోసం ప్రయత్నించి కృతార్థులయ్యారన్న పేరుతెచ్చుకున్నారు. నదీజలాల సమస్యల పరిష్కారంకోసం సయితం ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టాలి. రాష్ట్రాలలో అధికారంలో ఉన్నవారికే వదిలివెయ్యరాదు. సహాయం కావాలనేవారు ఘర్షణలు తగ్గించుకోవాలని అనిపిస్తుంది. గోదావరీ నదీజలాల సమస్యలు శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పరిష్కారం అయినట్లే తెలుగుగంగ సమస్యలు, తదితర సమస్యలు త్వరలోనే తీరిపోగలవని-ఆశించటంలో తప్పులేదు. నదులు ఏవో రాష్ట్రాలలో పుట్టి ఏవో రాష్ట్రాలలో పారి చేరే నదులలోనో, సముద్రంలోనో కలవవచ్చు. ఇవి అందరికీ చెందిన సంపదలని గ్రహించాలి. రాజకీయవాదులు ప్రాంతీయ దురభిమానాలని వదులుకుని జాతీయదృష్టితో వ్యవహరిస్తే కూడా మంచిదే. శ్రీ శంకరానంద్‌ది చివరి మాట కారాదు.

లోకాయుక్త నిర్వహణ-కర్తవ్యం

1983, నవంబరు 15వ తేదీన లోకాయుక్త - ఉప లోకాయుక్త ఆవిర్భవించాయి. పరిపాలనకు పట్టిన తుప్పును, అధికారానికి ఆవహించిన అవినీతిని ప్రక్షాళన చేయడమే వీటి కర్తవ్యం.

సమాజంలో చిత్రవిచిత్రంగా పెరిగిపోతున్నప్రత్యేకించి రాజకీయ రంగంలోను, పాలనా యంత్రాంగంలోను, పెట్రేగిపోతున్న అనాయ, ద్వేషం, స్వార్థం, అవినీతి, అధర్మాలను నిర్మూలించేందుకు సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేయవలసి వచ్చింది. నేటి కాలంలో పుట్టిన ప్రతి ప్రాణీ తన శక్తి సామర్థ్యాలతోను, ఉచితానుచితాలతోను నిమిత్తం లేకుండా, దురాశాపూరిత ధాపనతో తనలోటి వాడు ఏమైపోయినా సరే తాను మాత్రం దక్కిమిని చేజిక్కించుకోవాలనీ, ఎదిగి పోవాలనీ, పీల్చేశే ఎవరికీ అందకుండా ఎగిరి పోవాలనే కాంక్షతయంతో వుంది. ఆ ప్రయత్నంలో న్యాయం, ధర్మం, నీతి, నిజాయితీలు అణగారి పోతున్నాయి. దీనిని ఇలాగే కొనసాగనిస్తే కొంత కాలానికి నీతి మాటలు నిర్వచనాలే మారిపోతాయి అవినీతి. అధికార దుర్వినియోగం స్వైర విహారం చేయడానికి సన్నద్ధమవుతున్నాయి. ఈ దశలోనే వీటిని సమూలంగా నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు నాందీప్రస్తావన గావించింది. అవినీతి నిరోధక చట్టాలను చేసింది. ప్రత్యేక కోర్టులు, ధర్మాసనాలనునెలకొల్పింది. లోకాయుక్త - ఉప లోకాయుక్త వ్యవస్థను రూపొందించింది.

లోకాయుక్తకు గురుతరమైన బాధ్యతను అప్పగించడం జరిగింది. మంత్రులు, శాసన సభ్యులువంటి రాజకీయవేత్తలు, కార్యదర్శులు, సైన్ ధాన్యలర్లు, రిజిస్ట్రార్లు, వంటి అధికారుల అవినీతి చర్యలపై విచారణ జరిపి వారిని తగు విధంగా శిక్షించే విశిష్ట బాధ్యతను నిర్వహిస్తున్నది. తర - తమ భేదంలేదు - చిన్నా పెద్ద తేడాలేదు - సామాన్యుడైనా, సార్వభౌముడైనా ఒక్కటే. అందరికీ ఒకే శిక్ష - ఒకే రక్షణ. చట్టాల పరిధిలోనే ప్రత్యేక స్వపరిపాలనా పంథాగా వ్యవహరిస్తుంది. అవినీతి - అక్రమాలను ప్రక్షాళించి స్వచ్ఛమైన పాలనను ప్రజలకు అందివ్వడంలో లోకాయుక్త ప్రజలకు ఉపకరిస్తుంది, ప్రభుత్వానికి సహకరిస్తుంది. చట్టాలే చెవులుగా, ప్రజా హక్కులే కళ్ళుగా, ధర్మమే చేయి చివ కలంగా, న్యాయమే నాడిగా ఈ లోకాయుక్త వ్యవస్థ వర్ధిల్లాలన్నదే దీని ఏర్పాటులోని ధ్యేయం.

ప్రజా సమస్యల నివారణకు ఇది కల్పతరువు. అవినీతి, అక్రమాలను సింహస్వప్నం. అక్షరాన్యులు, నిరక్షరాస్యులు అనే భేదభావంలేదు. అవినీతి కార్యకలాపాలను గురించి టెలిగ్రాములు, ఉత్తరాల ద్వారా తెలియపర్చినా వాటిని ఫిర్యాదులుగా స్వీకరిస్తుంది. అంతేకాదు - వార్తా పత్రికల్లో వోటు చేసుకొనే పందల నాత్మక ఘోరాలు, కుంభకోణాలను కూడా తానే స్వయంగా ఫిర్యాదుగా స్వీకరించి న్యాయాన్యాయాలను నిర్ణయిస్తుంది. చేద్రాలు లేని ఫిర్యాదులను కూడా విచారిస్తుంది. అయితే అందులో నమ్మదగిన సమాచారం, విచారణకు యోగ్యమైన వివరాలు ఉండాలి. అతకాయిగా ఫిర్యాదులు చేయకుండా వుండేందుకే ప్రతి ఫిర్యాదుకు రూ. 25/-ల వంతున డిపాజిట్ చేయాలనే నియమాన్ని రూపొందించారు. నియమమైతే వుంది కాని నిరుపేదలు తమ అరోపణలను తెల్పుకొనేందుకు వీలుగా 98 శాతం దీన్ని పాటించడంలేదు. సాక్షులకు బత్తాలను చెల్లిస్తున్నది. సుదూర ప్రాంతాల్లో ఎక్కువమందిని విచారించవలసిన సందర్భాల్లో ఈ వ్యవస్థే వారి వద్దకు తరలి వెళ్ళుతున్నది. తన కార్యకలాపాల్లో వీలైనంత మేరకు వ్యావహారిక శైలిలో తెలుగునే వాడుతున్నది. సాక్షులు తెలుగులో చెప్పిన భావను యథాతథంగా నమోదు చేస్తున్నది. ఎట్టి ఫిర్యాదు మీదనైనా వారం పది రోజుల్లో చర్య తీసుకొంటుంది. తుది నెల్లో విచారణ పూర్తిచేసి తన నిష్కర్షలు తెలియజేస్తుంది, తుది నిర్ణయం తీసుకొంటున్నది, ఈ విధంగా స్వల్ప వ్యయంతో, అతి తక్కువ క్రమంతో అవినీతి అక్రమాలకు సత్వర పరిష్కారం కనబడుతున్నందుకు ఈ వ్యవస్థపట్ల ప్రజల విశ్వాసం పెరిగింది - పెరుగుతున్నది.

1984లో అందిన ఫిర్యాదులు 2,858. 1985లో ఇప్పటివరకు అందినవి 4,000. ఒక్క ఏడాదిలో ఫిర్యాదుల సంఖ్య దాదాపు రెట్టింపు కాబోతున్నది.

మహాడు 13 మంది అవినీతిపరులైన అధికార్లకు ఉద్వాసన పలకడమో, హోదాను తగ్గించడమో, ఇంక్రిమెంట్లు నిలిపి వేయడమో జరిగింది. 1985లో దైవిధ్యంతో కూడిన అనేక సమస్యలు లోకాయుక్త దృష్టికి వచ్చాయి. పింఛను చెల్లింపుల్లో అనుచిత జాప్యం, అస్తుల ఆక్రమణ, వస్తువుల ఎగవేత, అక్రమ నిల్వలు, దొంగ రవాణా. విద్యార్థుల సర్టిఫికెట్లు, పుస్తకాల దాచిపెట్టడం, చిత్ర విచిత్రాలు వంటివి అందులో వున్నాయి. శేషలం అవినీతి, అక్రమాలేకాకుండా ఇలాంటి నిర్లిప్త, నిర్లక్ష్య వైఖరిని కూడా లోకాయుక్త సరిదిద్దడం ముదావహం. పాలనా వ్యవస్థలో మార్పులు తెచ్చేందుకు సిఫార్సులు చేసింది. అనువర్తులు, కార్యాలయాలు, విశ్వవిద్యాలయాల నిర్వహణ తీరును గురించి, వాటిలో జరిగే అవకతవకలను ఎప్పటికప్పుడు అరికట్టే పద్ధతులను గురించి ఈ వ్యవస్థ అధ్యయనం చేసింది. ప్రభుత్వానికి సలహాలనిచ్చింది.

ప్రత్యక్ష సాక్ష్యాధారాల కోసం మాత్రమే అవినీతి నిరోధక శాఖ సహకారాన్ని తీసుకొంటున్నది. తదనంతర దర్యాప్తునంతా తానే స్వయంగా నిర్వహిస్తున్నది. సమాచారాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి, అక్రమాలను సమూలంగా నిర్మూలించాలన్నదే ప్రభుత్వం లక్ష్యం. స్వచ్ఛమైన, పరిశుద్ధమైన పాలనా యంత్రాంగాన్ని అందివ్వాలన్నదే ప్రభుత్వ ఆశయం. ఈ లక్ష్యాలను సత్వరంగా సాధించడం కోసం లోకాయుక్త ఇతోధికంగా కృషి చేస్తున్నది. తన కర్తవ్యాలను ఇప్పటివరకు వివాదరహితంగా, వ్యాఖ్యానాలకు అతీతంగా నిర్వర్తిస్తున్నది. అయితే శేషలం ఏ ఒక్క వ్యవస్థగాని, చట్టంగాని, నిబంధనగాని కాకుగా అవినీతి, అక్రమాలను వెదికి పట్టుకోలేదు అనే సత్యాన్ని ప్రజలందరూ గుర్తించాలి. ప్రతి ఒక్కడు ఎక్కడవున్నా, ఏమి చేస్తున్నా తన పరిధిలో వ్యక్తమవుతున్న అక్రమాలను, దుర్నీతిని, లంచగొండితనాన్ని బట్టబయలు చేయడం తన విద్యుక్త బాధ్యతగా భావించాలి.

- డి. యస్. కృష్ణమూర్తి

దినఫలం

28-11-1985 గురువారం శక॥ సం॥ 1907 - మార్గశీర్షం- 7

ఉద్యోగరీత్యా అనుకూలం. ఉదయాన్నే ఏదో శుభవార్త వినగలుగుతారు. దూరభారాలనుండి బంధువులో, మిత్రులో మీ యింటికి రాగలరు.

అదాయమందు వృద్ధి చెప్పతక్కువుగా, మారిన వ్యవహారాలందు చొరవ ఏర్పడుతుంది. మీ ప్రతిభ రాణించుటకు సదవకాశాలు ఏర్పడగలవు.

ఉద్యోగరీత్యా పెంపు చెప్పదగిన దినం. అలాగని ఊరకుండరాదు, కృషిలోపం ఉండరాదు, అప్పులు రాబట్టుకొనుటకు కృషి అవసరం.

స్థిరాస్తి విషయంలో బంధువులతోనో, చుట్టుప్రక్కల వారితోనో వాగ్వాదం ఉండగలదు. అలాంటి స్థితి యింకా కొన్ని దినాల వరకు ఉంటుంది.

బాలకాలంగా అనుకూలైనవారు, హటాత్తుగా వ్యతిరేకం కాగల పరిస్థితులు ఏర్పడగలవు. ఒకానొక విషయంలో మీకు వ్యతిరేకమైన తీర్పు రానున్నది.

కొందరకు సభాగౌరవం సంభవం. కొందరకు పత్రికా గౌరవం సంభవం కానున్నది. నాట్య నాటక, చలనచిత్ర రంగానుభవం గలవారికి అనుకూల సమయం.

మీయింట శుభప్రస్తావనలుంటాయి. మాట నలుగురిలో రాణించునకు రాగలదు. ఏ పరిస్థితులందుగూడ బాగ్వాదానికి దిగరాదని గ్రహించాలి.

మీతో బాగా పరిచయంగా ఉన్నవారి వలన ఉబ్బరేది ఏర్పడవచ్చు. మిత్రులే యిబ్బంది పెట్టారని బాధపడుతారు. ఆరోగ్యలోపం కూడా ఉంటుంది.

ఆరోగ్యరీత్యా బాగా వుంటాకొంటారు. ఉదయాన్నే శుభవార్తా శ్రవణం. స్థితిగలవారిని కలసి మీ కార్యం అనుకూలం గావించడం మరొక విశేషం.

ఎంత కృషి చేసినా తగిన ఫలితం అందలేదని యిప్పుడు బాధపడితే ఏం లాభం? కృషిదాలదని గ్రహించి దాగాపాటుపడటం నేర్చికోవాలి. వ్యయసూచక దినం.

మిత్రవర్గం శత్రువర్గం కానున్నదినం. అవసరాలకు తగినంత ద్రవ్యం అందటం కొంతలో కొంత మేలు. వైజ్ఞానికంగా కొందరకు పెంపుగలదని గ్రహించాలి.

నూతనాంశాలు గ్రహిస్తాడు. నూతన మిత్రులు మీకుకొన్ని వ్యవహారాలలో అండగా నిలబడగలరు. ఉద్యోగ విషయంగా అనుకూల వార్తాశ్రవణం.

- విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

లేఖలు

కులాంతర వివాహాలు

ఆర్యా, ఈ మధ్య మన నాయకులు మన దేశానికి ఉపయోగించే కొన్నిముఖ్యమైన సూచనలు చేశారు. అవి ఏవంటే- ప్రతి మండల కేంద్రం నుండి అన్ని గ్రామాలకు రోడ్లు, ఆర్.టి.సి. బస్సులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి శ్రీ రామారావుగారు కోరారు. గ్రామాలనుఅభివృద్ధిచేయాలని లోకాయుక్త శ్రీ అవుల సాంబశివరావుగారు కోరారు.

ఇంకా పెళ్ళికాని గజిపెడ్ అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు కులాంతర వివాహాలు చేసికోవాలి. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు పెంచాలని శ్రీ జగజీవన్‌సింగ్‌గారు కోరారు. ఇవి నిశ్చయంగా దేశానికి మేలుచేసే సూచనలు. వీటిని అమలు జరపటంలో ప్రభుత్వాధికారులు శ్రద్ధవహించాలి. మరో విషయం ఏమిటంటే మండల కేంద్రాల నుండి అన్ని గ్రామాలకు పేవేరోడ్లు మట్టి, కంకర రోడ్లుకాకుండ కాడురోడ్లు వేయాలి. సైకిళ్ళకు బస్సులకు రద్దు చేసి ఆర్. టి. సి. బస్సులు నడపాలి. "ప్రతి గ్రామానికి బస్సు" అనే పథకం అమలు చేయాలి.

ఇక కులాంతర వివాహాలు చేసికొనే నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలి. కులాంతర వివాహాలు చేసికొనే కూలివారికి రెండు ఎకరాల పొలం ఇవ్వాలి. ఆ కులాంతర వివాహాలు అగ్రవర్ణాలకు, తక్కువకులాలుగా వర్గీకరించబడిన వారి మధ్యే జరగాలి.

ఎస్. రహంతుల్లా, పులికల్లు, పొదలకూరు మండలము.

దినఫలం

ఆర్యా, ఆంధ్రపత్రికలో ప్రతిరోజూ ప్రచురించుచున్న "దినఫలం" నూటికి నూరుపాళ్ళు నా మీన రాశికి సరిపడుచున్నది. శ్రీ పండిత, విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రిగార్కి, ప్రచురించుచున్న మీకు నా ధన్యవాదములను అర్పించుచున్నాను.

శ్రీ వీరబ్రహ్మేంద్ర భక్తసమాజస్థాపకులు, డా॥ డి. సూర్యనారాయణరావు, 2 వ వార్డు, గుడివాడ, 521301

అన్యాయం

ఆర్యా, కేంద్రప్రభుత్వంవారు లెవీ పంచదార కేజికి 0-40 పైసలు పెంచినట్లు ప్రకటించినారు. ఇది చాలా అన్యాయం. వినియోగదారులు చాలా ఆందోళన చెందుతున్నారు. కాబట్టి ఈ విషయములో మరలా ఆలోచించి తగ్గించవలెను.

ఎస్. చైతన్య. కృంగవృక్షం (వ॥ గో॥).

వెలగవు

ఆర్యా. కొవ్వూరు, రాజమండ్రి బ్రిడ్జి మీద విధిదీపాలు అర్ధరాత్రిగాని వెలగవు. బ్రిడ్జి మీద రాత్రి ఎక్కువగా మనుషులు తిరుగుతూవుంటారు. ఇక్కడ విద్యుత్ కొరతలేదు. నిబ్బంది నిర్లక్ష్యకారణం. విద్యుత్‌సిబ్బంది ఇక్కడ విద్యుత్‌లైన్లను దాగుచేసిన పాపాన ఏనాడూపోలేదు.

గాదిరాజు శ్రీనివాసరావు. 7-5-15 కంతమణివీధి, కొవ్వూరు-534350

కారంచేడు సమస్య

ఆర్యా, 1985 జూలై 17న కారంచేడు అగ్రకులాలవాడు అదే గ్రామానికి చెందిన హరిజనులపై జరిపినధాడిఒక్క ఆంధ్రరాష్ట్రాన్నేగాక, యావత్‌భారత దేశాన్ని కదిలించింది. కాని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి హృదయాన్ని కదిలించలేదు కారంచేడు బాధితులకు తనవంతువంతిన ఆర్థిక సహాయంతో వారి బాధలు సమస్యలు తీరుతాయని ప్రధాని భావిందారేమో, కారంచేడు సంఘటనపై ఆయన ఇంతవరకు నోరు విప్పలేదు.

ఇది ప్రధాని ధోరణి అయివుండగా. ముఖ్యమంత్రి శ్రీ రామారావు కారంచేడు సమస్యను శాశ్వతంగా పూర్తాదివతముచేసే ఉద్దేశ్యములో మన్నట్లు కనిపిస్తోంది. పైగా కారంచేడు హరిజనులకు జరిగిన అన్యాయాన్ని ప్రజల దృష్టికి తీసుకొనిరావటానికి జరిపించిన బహిరంగసభలను ధ్వంసం చేయడం, పోలీసు లాఠీలను ప్రయోగించడం మాజీ కాసనసభ్యులు శ్రీ టి. అమృతరావు వంటి దళిత నాయకుల నిరాహారదీక్షలకు సిద్ధులోనే విఘాతం కల్పించటం వంటి విధు శుశత్వ చర్యల కారణంగా ఈ కారంచేడు సమస్యల పరిష్కారానికి దారి అగుపించటములేదు.

శ్రీ కత్తి పద్మారావును, శ్రీ పలగాని రాజశేఖరుడును విడుదలచేసినా, కారంచేడు బాధితులకు చీరాలలో శాశ్వత నివాసం ఏర్పాటుచేసినా, కారంచేడు సంఘటనపై న్యాయవిచారణకు ఆదేశాలిచ్చినా కారంచేడు సమస్యకు ఇవి పరిష్కారమార్గాలు కావు.

కారంచేడు సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలన్నా రాష్ట్రంలోని హరిజనులు శాశ్వతశాంతిని పొందాలన్నా ఎనాటికో కారంచేడు మారణకాండకు బాధ్యులైనవారో. ఆ నిజమైన నేరస్తులను గుర్తించి కఠినంగా శిక్షించటానికి తగు చర్యలు రాష్ట్రప్రభుత్వం గైకొనాలి.

అటు ప్రధాని, రాష్ట్రపతి. ఇటు శ్రీ రామారావు కారంచేడు సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు గైకొనకపోతే కారంచేడు సమస్య పూర్తాదివతం చేయటానికి ప్రయత్నిస్తున్నట్లు భావించాలి. అంటే దేశంలోని హరిజనులు, వారి సమస్యలు పూర్తాదివతము అయినట్లే.

బుల్లా రాజారావు, మంగళగిరి, (గుంటూరు)

మనవి

ఆర్యా. తెలుగు విశ్వవిద్యాలయమును శ్రీశైలంనకు తరలించుటకు ప్రయత్నములు చేయుచున్నారు. దాని కోసము శ్రీశైలంలో 400 ఎకరముల స్థలమును కూడా ఏర్పాటుచేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కాని అది అన్యాయం. సుమారు 23 వేల జనాభాగల శ్రీశైలం ప్రాజెక్టు (నుండి పెంట)లో పెట్టకుండా సుమారు మూడు వేల జనాభాగల శ్రీశైలం నందు పెట్టుట అన్యాయం.

ఎం. రామమోహనరావు, మీదువీధి శ్రీశైలం ప్రాజెక్టు-518102

డేలీ సీరియల్

జీవన విపంచి

కె. తాయారమ్మ

(గత సంచిక తరువాయి)

9 "అమ్మాయ్ అల్లుడుగారు ఈ వెలవులలో వస్తారంటావా? ఆయన ఏమన్నారు?" అతులకి మున్నం రాస్తూ ప్రశ్నించారు భద్రమ్మగారు.

"ఏమో అమ్మా అయనగారికి వెయ్యిపనులు! ఎప్పుడూ కేసులూ లావాదేవీలు కైంట్లు వీటితోటే సరిపోతుంది ఆయనకి!" అంది సర్వమంగళ అతులు పక్కలు నోట్లో వేసుకుంటూ.

ఏ సమస్యకైనా పరిష్కారం చెయ్యగలమనిషి ఆ ఇంట్లో భద్రమ్మగారే. అందుచేత మనమరాలి పెళ్ళి విషయం ఈ రోజు కూతురితో తేల్చుకుందామనుకుంటున్నారు అవిద.

"ఎమర్రా అసలు సంగతి మాట్లాడండి ఇంక! ఈ అక్కరలేని మాటలన్నీ ఎందుకు? ఇప్పుడు నా వయస్సెంత అనుకున్నారు?" సన్నమ్మగారి దోరణి మొదలయ్యింది.

భద్రమ్మగారికి కాస్త విసుగు కలిగినా అత్తగారి మాటకి అవిద ఎన్నడూ ఎదుట చెప్పి ఎరుగదు. కాస్త శాంతంగానే సమాధానం చెప్పారు. "మబ్బు పెళ్ళి విషయం మాట్లాడదామనే ఇక్కడ సమావేశమయ్యాము మేమంతా! మీ పెద్ద ప్రాణం వుండగా ఈ శుభకార్యం జరిపించాలని నా ఉద్దేశ్యం! అత్తయ్యగారూ మీరేమీ కంగారు పడవద్దు. నిశ్చింతగా వుండండి.

అభయహస్తాన్నిస్తున్న దేవతలా కనుపించారు భద్రమ్మగారు అత్తగారైన సన్నమ్మగారికి.

అవిదబోసి నోటితో నవ్వారు.

తరువాత భద్రమ్మగారే ప్రారంభించారు ప్రసంగాన్ని. "అమ్మాయ్ మబ్బుకి పద్దెనిమిదవ ఏడు వచ్చింది." కిష్టుడికి కూడా పాతికదాటాయి కదా! అందుచేత ఈ ఏడన్నా పెళ్ళి జరిపించేస్తే దావుంటుందని నా అభిప్రాయం. మన అగ్రహారంలో దాని తరుడు వాళ్ళందరికీ ఈపరికే పెళ్ళిళ్ళయ్యాయి! బోసి అది చదువుకుంటోంది కదాని, కిష్టుడి చదువు ఇంకా పూర్తికాలేదని ఇంతవరకు ఊరుకున్నాను. మధ్యేమార్గంలోచించావు?" అన్నారు.

"నేను వేరే ఆలోచించడానికే ముందు! చిన్నప్పటినించి కిష్టుడికి మబ్బునిచ్చి పెళ్ళి చెయ్యాలన్నదేగా మన అందరి అభిప్రాయం. అయినా అమ్మా మబ్బు చదువు ఇంకొక్క ఏడాది వుంది. అదికాస్తా అయిపోతే ఈ శుభకార్యం జరిపిస్తే దావుంటుందేమో!" అని నా అభిప్రాయం.

"విజయీ! దాని కాలం ఎప్పుడూ ఒక్కతీరున వుండదు! నా మనస్సెందుకో వెంటనే ఈ పెళ్ళి చెయ్యమని ప్రోత్సహిస్తున్నది!" అని "మీరేమంటారు?" అంటూ భర్తను ప్రశ్నించారు భద్రమ్మగారు.

"నీ మాట ఎప్పుడైనా కాదన్నానా భద్రం?" అంటూ నవ్వారు యజ్ఞనారాయణ దీక్షితులుగారు.

"అబ్బాయ్ గణపతీ నువ్వు వెంటనే దావని రమ్మని ఉత్తరం రాయి!" అంటూ గణపతిశాస్త్రికి ఆజ్ఞజారీ చేశారు.

తలవంకించారు గణపతిశాస్త్రి.

భద్రమ్మగారు మళ్ళా అన్నారు. నిరంజనశాస్త్రిగారి దాదాయిల్లు అమ్మకానికి వస్తే కొన్నాను. అక్కడ కిష్టుడు ప్రాక్టీసు పెట్టుకుంటాడని. అందరూ అనుకోణం నన్ను అడుగుతున్నారు. "మీ మనవడి చదువు అయిపోయిందా? ఇక్కడ ప్రాక్టీసు ఎప్పుడు పెడతారు?" అని "పెళ్ళి ఎప్పుడు చేస్తారు?..." అని కూడా నన్ను వేధిస్తున్నారు. అందుచేత మనం త్వరలోనే ఒక నిర్ణయానికి రావాలి!" దృఢనిశ్చయంతో పలికింది భద్రమ్మగారి గొంతు.

ఇదంతా మౌనంగా వింటున్న కృష్ణశాస్త్రి అన్నారు. "అమ్మమ్మా ఈ పెళ్ళి గురించి మబ్బుని ఒక్కమాటన్నా అడిగావా? మీ కాలంలోలా చిన్నతనాలలో జరిగే పెళ్ళిళ్ళు కావుగా ఇవి? మబ్బు కూడా మైనారిటీ తీరిన పిల్ల! అమెకు కూడా కొన్ని అభిప్రాయాలుంటూ వుంటాయి."

కృష్ణశాస్త్రి మాటలకు అందరూ దిగ్భ్రాంతి చెందారు. "కిష్టుడు ఎందుకిలా మాట్లాడుతున్నాడు? మబ్బుకి కిష్టుడికి చిన్నప్పుడే నిశ్చయమైంది పెళ్ళి. డాక్టర్ చదివిన అబ్బాయికి కవీసం బి.ఎ. అయినా లేకపోతే ఎలా" అని మబ్బుని చదివిస్తున్నారు కాము. కాని కిష్టుడికి ఎదుటికిలాటి పందేహం వచ్చింది? ఎవరి మనస్సులో వారే గుంజాటనపడుతున్నారు.

అప్పుడు సన్నమ్మగారు అన్నారు "అయినా ఎందుకర్రా ఈ మాటలు? మబ్బుని అడిగేదేమిటి? దాని మొహం! దాని ఈడువాళ్ళకి ఏనాడో పెళ్ళిళ్ళయి పోయాయి! చూడు ఆ బిట్టి కామేశ్వరికి, బుచ్చి వెంకటలక్ష్మికి...ఇంకా...

"అవును ఆ బుచ్చి వెంకటలక్ష్మి భర్తను పోగొట్టుకుని పుట్టింటికి చేరిందిగా ఈ వయసులో!" అంటూ హేళన చేశారు కృష్ణశాస్త్రి.

"ఈ కాలం కుర్రాళ్ళతో మాట్లాడలేం నాయనా! మీ ఇష్టం వచ్చినట్టు చెయ్యండి." అంటూ మౌనం వహించారు సన్నమ్మగారు.

"వాదోప వాదాలకు తగిన సమయంకాదు ఇది. చెయ్యవలసిన కార్యాన్ని గురించి ఆలోచించాలి!" అన్నారు యజ్ఞనారాయణ దీక్షితులుగారు.

అప్పటికా ప్రసంగం ఆగింది.

సైమ మూడుగంటలు కావస్తున్నది.

ఇంక భద్రమ్మగారి దగ్గరికి అతిథులు వస్తారు. అవిద ఏదో పురాణమో పుణ్యకథో చదువుతారని అక్కడ చేరుతూ వుంటారు.

యజ్ఞనారాయణ దీక్షితులుగారు నాలుగుగంటలయ్యే సరికల్లా వీధి వసారాలో ఫేమ అల్లిన చాలు కుర్చీలో కూచుంటారు. విశాలమైన ఆ వసారాలో చాలామంది పండితులు, ఘనాపాటీలు, వేదవేత్తలు సంస్కృతాంధ్ర భాషాకోవిదులు చేరుతూ వుంటారు. అది మొదలు సాయంత్రం ఆరుగంటల [illegible] జరుగుతూనే వుంటాయి

ఆ రోజుకి ముఖ్యమైన విషయంమీద [illegible] పీఠంనించి శివశంకర ఘనాపాటీగారు విజయనగరం వస్తున్నారు. ఆయన వయస్సు ఇంకా ముప్పై ఐదు. అవధానిగారి వెరిగిపోతూ వుంటాయన. ఈ కాలంలో వేదవేదాంగాలలో అరితేరినదిట్ట. ఉపనిషత్తుల అర్థాన్ని శోధనచరడంలో అందెవేసిన చేయి ఆయనది. అలాంటి ఘనాపాటీగారిని కూడా పిలిచి ఘనంగా సత్కరించాలని నిశ్చయించుకున్నారు. ఆ భారాన్ని యజ్ఞనారాయణ దీక్షితులుగారి మీదవేశారు. ఆయన వరేనన్నారు.

గణపతిశాస్త్రిని విజయనగరం పంపిస్తానని అన్నారు యజ్ఞనారాయణ దీక్షితులుగారు.

నిరంజనశాస్త్రిగారి దగ్గర కొన్ని డాబా ఇండ్లు శివశంకరశాస్త్రిగారి మకాం నీలకంఠేశ్వరాలయంలో సాయంత్రం నాలుగుగంటలదాటి ఆరుగంటలవరకు వేదోపనిషత్తుల మీద ఉపన్యాసాలు, చర్చలు జరుగుతాయి

అంతరిక్షంలో స్థావరం ఏర్పాటుకు నాంది

15 కెనావెరాల్, నవంబరు 27:

అట్లాంటిస్ అనే పేరుగల వ్యోమ నౌక ఇక్కడినుండి వెళ్లవాడు జాతీయ కెనడి అంతరిక్ష కేంద్రం 210 మీటర్ల వేదిక నుండి అకాశంలోకి విడుదల అయింది. అకాశం అంతా తారాజువ్వలు, ఇతర బాణాసంచా కాంతులతో నిండిపోయినట్లుంది. ఇది రాత్రి పగలా అని దిగ్భ్రాంతి కలిగింది.

ఇందులో గురుత్వ వ్యోమగాములు ప్రయాణం చేస్తున్నారు. మొదటిసారిగా ఒక మెక్సికో దేశస్థుడు అంతరిక్షంలోకి వెడుతున్నాడు, ఇంకనేడు రోడార్స్ నెరవేలా వయసు 52 సంవత్సరాలు, ఇతడు కమ్యూనికేషన్ ఇంజనీరుగా పని చేస్తున్నాడు. మెక్సికో వైపరీలిస్ ఉపగ్రహాన్ని వదిలడం. మెక్సికోలో ఇటీవల సంభవించిన దూకుడుల వల్ల వాటిలిన ప్రదేశాలను పోలీయడం, జీవజన్యు శాస్త్ర పరిశోధనలు మొదలయిన ప్రయోగాలు నెరవేలా చేస్తాడు.

46 మిలియన్ డాలర్లు ఖర్చుపెట్టి తయారుచేసిన ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ఉంచుతాడు. ఇదొక అస్ట్రేలియా ప్రభుత్వం అంతరిక్షంలోకి పంపిన రెండు ఉపగ్రహాలను, అర్, సి. ఏ. కార్పొరేషన్ ఉపగ్రహాన్ని అర్బిట్‌లో తిరిగేటట్లు చేస్తాడు.

ఈ అర్. సి. ఏ. ఉపగ్రహాన్ని ఇన్‌స్యూర్ చెయ్యలేదు. ఇటీవల అనేక ఉపగ్రహాలను అంతరిక్షంలో వదంపడంలో వైఫల్యం చెందడంవల్ల భీమా తగ్గించి ఎక్కువ ప్రీమియం వెల్లించ వలసి వచ్చింది,

షేర్ ఉడ్ స్పేస్‌సెంటర్, బ్రెజిలాస్ అంతరిక్షం నుంచి భూమిపై 6 గంటలు నడుస్తాడు. దీని వల్ల మున్ముందు అంతరిక్షంలో ఒక వ్యోమాలయాన వసతి ఏర్పడుతుంది.

గంటకు 28 వేల కి. మీ. వేగంతో దూసుకుపోతున్న అట్లాంటిస్ నుండి ఇద్దరు వ్యోమగాములు శూన్యంలోకి నడిచి 15.7 కిలోమీటర్ల దూరాన్ని నిలబెట్టడానికి ప్రయత్నిస్తాడు ఇక్కడ స్పేస్ స్టేషన్ నిర్మించడానికి 11 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తాడు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్ కట్టడం అత్యంత క్లిష్టతరమైన పని అని నిపుణులు అభిప్రాయపడ్డారు.

ఇవే కాకుండా కడపు కాండిస్తున్న అణుపరీక్షలు, పారిశ్రామిక ప్రమాదాలు, ఇంధన సంక్షోభం, ఆకలి, పేదరికం, నిరుద్యోగం, ఆరోగ్యం, పరిశోధనకు పోటీలు తీస్తాడు.

నెరవేలా అక్కడ్నుంచి దేనికొంటాడు. అంటే మూడులతో కాకుండా కక్ష్యలో పాకితే అంతరిక్షంలో ప్రయాణంచేసే వారు బెంగపడకుండా ఉండటానికి దీనిని అయన వర్ణిస్తున్నారు.

ఢిల్లీలో మహిళ మానభంగం: యం.యల్.ఎ హత్య

న్యూఢిల్లీ నవంబరు 21:

మహారాష్ట్ర సరాజిల్లా శోలాపూర్ జిల్లా సోలాపూర్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ డి. బి. అడక్ ఒక యువతిపై అత్యాచారం చేసినందుకు న్యూఢిల్లీలోని కస్తూర్బా గాంధీ మార్గ్‌లో ప్రజలు ఉరివేసి 20వ తేదీన చంపివేశాడు.

ఈ శాసనసభ్యుడు ఢిల్లీలోని రాష్ట్రపతి భవనం అతిథి గృహం మహారాష్ట్ర సదనంలో మకాంచేసి కన్యకలుండా పోయాడు, అతిథి గృహం మేనేజర్ ఏర్పాటు అతను ఇచ్చిన పోలీసు అధికారిగా పోలీసులు శ్రీ అడక్‌కోసం గాలించారు. దినపత్రికకు ఇన్పుగా ఉత్తర ఢిల్లీలోని శక్తినగరిలో గుర్తుతెలియకుండా పడివున్న శవం ఇతనిదేనని నిర్ధారణ జరిపి పోలీసులు గుర్తించారు.

కర్జన్ రోడ్ అపార్టుమెంట్స్‌లో వుంటున్న ప్రమతి సరోజ అనే మహిళపై శ్రీ అడాంక్ అత్యాచారం చేసినట్లు వదంతులు వచ్చాయని అమె స్వయంగా ఈ విషయం కర్తత్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత అపార్టుమెంట్‌లో శ్రీ అడాంక్ శవం కనిపించినట్లు పోలీసులు చెప్పారు.

నేడు మహారాష్ట్రలోని స్వగ్రామంలో అయన భౌతికకాయానికి దహనక్రియలు జరిగాయి.

పంజాబు గవర్నరుగా శర్మ ప్రమాణస్వీకారం

చండీగఢ్, నవంబరు 27:

పంజాబ్ కొత్త గవర్నరుగా దార్జున శంకర్ దయాళ్ శర్మ మంగళవారం పొద్దుపోయాక ఇక్కడ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. పంజాబు-హరియానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి.సి. జైన్ అయనచేత ప్రమాణ స్వీకారం చేయించారు.

విద్యార్థులు ఎక్కువ వేతనాలు తక్కువ

నల్లగొండ, నవంబరు 27:

ప్రత్యేకోపాధ్యాయుల సర్వీసులను రెండు నెలలలోపుగా క్రమబద్ధం చేయకపోతే ప్రత్యక్షపర్యవసాన తలపడగలమని జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వహీదుల్లా ఖాన్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

గత ఏడాది జనవరిలో డి. 880 నెల పరి స్థిరపరేతనంతో ఛాట్రిమ్యాక్షలగా 1400మంది ప్రత్యేకోపాధ్యాయులను ప్రభుత్వం నియమించింది. ఈనాటికి వారి సర్వీసులను క్రమబద్ధం చేయలేదు. అయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకన్న వీరిలో చాలామందికి విద్యార్థులు ఎక్కువగా వున్నారు. జీతాలు మాత్రం అసెంబ్లీకన్నా తక్కువగా వున్నాయి. ఉపాధ్యాయుల సహనాన్ని యింకా పరీక్షిస్తూపోతే పరిణామాలు దారుణంగా వుంటాయని శ్రీ వహీదుద్దీన్ హెచ్చరించారు. (వి)

పాక్‌లోని భారతసిబ్బంది పై కెనడా సిక్కుల అమానుష్యం

ఇస్లామాబాద్, నవంబర్ 27

లాహోర్ రాజకీయం పాకిస్తాన్ బిచ్చిన ఎనిమిదిమంది కెనడా సిక్కులు భారత దౌత్యసిబ్బందిపై అమానుష్యానికి పూనుకొన్నారు. ఈ అమానుష్యం భయంగా ఇద్దరు అధికారులకు తీవ్రంగా గాయాలు తగిలాయి. ఈ సంఘటన లాహోరులోని డెలాసాహెబ్ గురుద్వారాలో జరిగింది.

ఈ ఇద్దరు భారత దౌత్యఅధికారులని పాకిస్తాన్ సిక్కు ఒకరుచెప్పగా, కెనడా సిక్కులు వారిని తన్నారని, నూరకత్తులతో పొడిచారని ప్రత్యక్షసాక్షి ఒకరు వెల్లడించారు.

భారత అధికారులకు తలగాయాలతో అసుపత్రిలో చేర్చారు. వారికి ప్రమాదం లేదని డాక్టర్లు చెప్పారు. కాని వారిని కనీసం ఒక రోజుపాటయినా హాస్పిటల్ పర్యవేక్షణలో ఉంచితగుతుంది.

భారత రాయబారి శ్రీ ఎస్. కె. సింగ్ లాహోర్ అసుపత్రికి వెళ్ళి, గాయాలు తగిలిన అధికారులను పరామర్శించి సదరు నిందితులపై చట్టపరమైన చర్య తీసికోవలసిందని పాకిస్తాన్ అధికారులను కోరారు.

విదేశాంగ ఉండగా. పాకిస్తాన్ సమాజం మహిళల పట్ల వివక్షత చూపుతోందని దుజువు చేసారు. ప్రాథమిక కనీస పూర్తి కాకుండానే అరవైశాతం దారిద్ర్యం చదువులు మానివేస్తున్నారని, పాకిస్తాన్‌లోని ఉద్యోగాలలో మహిళలు ఐదు శాతం మాత్రమేనని అయన చెప్పారు. ప్రతిపాదనను పాకిస్తాన్ సెనెట్ మెజారిటీ సభ్యులు తోసి పుచ్చారు. అందువల్ల పాకిస్తాన్ సెనెట్‌లో "పురుషులకు మాత్రమే" ప్రవేశం ఉంటుంది.

ఈ ప్రతిపాదనను శ్రీ జి. వి. ఎల్ తల్లి మాత్రమేనని కూడా స్పష్టీకరించిందని పాకిస్తాన్ అధికారులను కోరారు.

పాకిస్తాన్ సెనెట్ పురుషులకే

సెనెట్‌లో కొన్ని సీట్లు స్త్రీలకు రాత్యాంగ బద్ధంగా కేటాయించాలన్న ప్రతిపాదనను పాకిస్తాన్ సెనెట్ మెజారిటీ సభ్యులు తోసి పుచ్చారు. అందువల్ల పాకిస్తాన్ సెనెట్‌లో "పురుషులకు మాత్రమే" ప్రవేశం ఉంటుంది.

ఈ ప్రతిపాదనను శ్రీ జి. వి. ఎల్ తల్లి మాత్రమేనని కూడా స్పష్టీకరించిందని పాకిస్తాన్ అధికారులు తెలిపారు.

ఆయుధ పోటీపట్ల భారత్, వియత్నాంల తీవ్ర ఆందోళన

హనోయ్, నవంబరు 27

అర్థిక రంగంలో వియత్నాం సాగిస్తున్న ప్రయత్నాలకు శ్రీ రాజీవ్ గాంధీ పూర్తి మద్దతు ప్రకటించారు. అంతర్జాతీయ స్థాయిలో రెండుదేశాలు కలిసి కట్టుగానే వ్యవహరిస్తున్నాయని అలాగే వుండాయని తెలిపారు. అణ్వస్త్రాలకు పెత్తనాన్ని వివక్షతను సమిష్టిగా వ్యతిరేకించగలమని చూపించారు, ఉభయ దేశాలు శాంతి సహకారాల కోసం పోరాడ గలవని పరాయీకరణకు ఆర్థిక అవమానాలకు తగ్గింపుకు కృషి చేస్తాయని శ్రీ రాజీవ్ ఇక్కడ జరిగిన ఒక ర్యాలీలో చెప్పారు.

అంతకు ముందు తమ గౌరవార్థం వియత్నాం కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శి ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ శ్రీ రాజీవ్ కంపూచియా ప్రజలకు భారత్ అందిస్తఇచ్చిన పూర్తి సహకారం పునరుద్ఘాటించారని స్పష్టం చేశారు.

అణుయుద్ధ ప్రమాదం నిరోధానికి శాంతి పరిరక్షణకు, పరస్పరవాదం శాంతి విషక్షత అవశేషాల తొలగింపుకు గాను సాంకేతిక, వ్యూహాత్మక పరాయీకరణకు సాగే ఉద్యమాన్ని తీవ్రతరం గావించవలసిందిగా రెండు దేశాలు విజ్ఞప్తిచేశాయి అయుధ పోటీ పరాయీకరణ సాగుతున్నందుకు శ్రీ రాజీవ్ శ్రీ లిజిలాన్ తరు ఆందోళన వ్యక్తం చేశారు. హిందూ మహా సముద్రంలో సైనిక బలాలు ఉపసంహరణ అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ అవశ్యకత సహా పెక్కు అంశాలు ప్రస్తావించారు.

శ్రీ రాజీవ్ తమ సమాధానంలో అణ్యస్త్రయుద్ధ నివారణ బాధ్యత ఈ అయుధాలు గల రాజ్యాలదేనని చెప్పారు. అణ్యస్త్రయుద్ధంలో ఎవరూ గెలవరని కనుక అలాంటి యుద్ధం జరుగకూడదని శ్రీ రీగన్ శ్రీ గోర్బచేవ్‌లు చేసిన ప్రకటనను శ్రీ రాజీవ్ హర్షించారు.

అధికారుల అండతోనే కలప అక్రమరవాణా

(1 వ పేజీ తరువాయి)

పేదలో దమ్ముకట్టేది మాకు సంబంధం వుందదని అంటూ శ్రీ వ్యాస్ పేదలమీద పర్మిట్ వున్న వార్త వాస్తవమేనని ఆదివారపత్రికలో 19వశేదీ సెంపు కాబట్టి దమ్ము కట్టలేదనేది యదార్థమూకాదని 18వ తేదీ నవిడిసమేనని ఈ అక్రమ రవాణా జరుగుతున్న వార్త తనకు తెలియదనే ఇల్లెందు డిపోను పరిశీలించగా వ్యాస్ పేదుమీద పాడినరెండులాట్లుకలప ఇల్లెందు డిపోలో వున్నదని, కొత్తగూడెం నుండి వ్యాస్ పేదు మీద అక్రమ రవాణా జరుగుతున్న కలపకు ముగ్గురు రేంజ్ ఆఫీసర్లు అందవందలు వున్నాయని అను మానిస్తున్నామని, ఇప్పటికే వారిని సస్పెండ్ చేశామని, మరో ఇద్దరైన వాయనందనరావు. పరమేశ్వరరావులపై అధికార చర్య తీసుకోబోతున్నట్లు చెప్పారు. పర్మిట్ విషయంలో ఎస్.పి. శ్రీ కె.ఎస్. వ్యాస్, విజయవాడ పేదు మీద ఉన్నట్లు ఆయన అంగీకరించారు. కాని అది పేదుగల వ్యక్తి మరొకరు పుండరాదనేందుకు కూడా వీలు లేదని అయన అన్నారు.

యదేచ్ఛగా కలపను అధికారుల అండతో యిదే పర్మిట్‌తో కొత్తగూడెం నుండి కలప రవాణా అడవులో అధికారుల ప్రమేయం కూడా ఉండటంతోనూ, ఎస్.పి. శ్రీ వ్యాస్ హైదరాబాద్‌లో అధు వాతనంగా విశ్రాంతిని గృహానికి కొత్త గూడెం ప్రాంతం నుండి అధికారుల అండదండలతో కలపకు డొంగ పర్మిట్ వ్యవస్థీకరిస్తున్నారని తెలుస్తోంది.

ఈ విషయంలో పంగల్ జిల్లా కన్వీనర్ ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జిగా ఉన్న శ్రీ ఆర్. ఆర్, రెడ్డి మామల్లు రిక్రూట్లు పాల్గొనేలా చేస్తున్నారని, శ్రీ రెడ్డిని ఈ అక్రమరవాణా విషయంలో వివరణ కోరగా తేసు దర్యాప్తులో వున్నదని మాట దాట వేశారు.

శ్రీ వ్యాస్ ఇచ్చిన ప్రకటనకు, ఇక్కడ అటవీశాఖాధికారులు చెప్పిన విషయాలకు పొంతనలేకుండా వున్నాయనే అనేక అనుమానాలకు దారితీస్తున్నాయి, ఇల్లెందులో అధికారికంగా పాటుపడాలని శ్రీ వ్యాస్ అంటున్నా, అయినట్టు అధికారులు మాత్రం పర్మిట్‌మీద శ్రీ వ్యాస్ సంతకం లేదని అంటున్నారు.

ఇంత జరుగుతున్నా అక్రమ రవాణాలో పట్టుబడ్డా, తెలవెనక అక్రమ వ్యక్తులను అధికారులు కాపాడటానికి ఎంతో తంటాలు పడుతున్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

నిజంగా ఈ రవాణా అధికారులకు తెలియకుండా జరుగలేదని, పేదవాళ్లు పంట చేసుకోవడానికి నాలుగు కర్రపుల్లలు కొడితే పట్టుకుని, నాన అవస్థలు పెట్టే అటవీ శాఖాధికారులు అక్రమ రవాణాకు పాల్పడుతున్న అధికారులను కాపాడటానికి ఎన్నో తంటాలు పడుతున్నారని ప్రజలు భావిస్తున్నారు. ఈ అక్రమ రవాణాలో కొత్తగూడెం ప్రాంతం రేంజ్ అధికారులు పోటీపడటం గమనార్హం.

అక్రమ రవాణాకు పూనుకున్నవారిపై చర్య తీసుకోవడంలో జాప్యం చేయడం తేసును తప్పదారిని పట్టించడానికి అని ప్రజలకు భావన రాదా అని హైదరాబాద్ నుండి వచ్చిన అధికారులకు తేసు స్వాధీనపరచడం జరిగిందని. రెండు మూడు రోజుల్లో యదార్థ పరిస్థితి ప్రజలకు తెలియగలదని డి.ఎఫ్.వో ప్రభాకరరావును పర్మిట్ విషయం అడుగగా ఈ కలప మాత్రం శ్రీ కె.ఎస్. వ్యాస్ పేదు మీదనే వున్నదని. ఇల్లెందులో కలప వుండగా కొత్తగూడెంలో రోడ్ చేసి తరలించడం అనుమానానికి దారి తీసిందని అన్నాడు. ఈ విషయంలో మీమీద పోలీసులుండి వత్తిడి వస్తున్నదని కదా అని అడుగగా అయన మౌనం వహించాడు.

అధికారులు ఎంత అండదండవున్నప్పటికీ వ్యాస్ పేదుమీద పాడిన కలప ఇల్లెందు డిపోలోనే స్టాక్ వుండగా అదే పర్మిట్‌తో కొత్తగూడెం డిపోనుండి కలప రవాణా అవడం అధికారుల ప్రమేయం లేకుండా జరుగదని ప్రజలు భావిస్తున్నారు. (కం)

శ్రీమతి సూరికమల కాలధర్మం

హైదరాబాద్, నవంబర్ 27

స్వర్గీయ బిపవరాజు సోమేశ్వరరావు ధర్మపత్ని, డా. టి. వి. ఎస్. వంతి రావు మరదలు శ్రీమతి సూరికమల హైదరాబాద్ విద్యానగర్ 1-9-280/8 గృహంలో ఈనెల 20 వ తేదీన స్వర్గస్తులయినారు.

రబీలో రైతులకు అరు లక్షలు సబ్సిడీ

అనంతపురం, నవంబరు 27:

రబీ సీజన్‌లో రైతులకు వివిధ పథకాల పేరుతో పరిపూరిస్తున్న రాయితీకోసం అనంతపురంజిల్లాకు అరు లక్షల రూపాయల సబ్సిడీదనం కుటుంబానికి దని వ్యవసాయాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ.హెచ్. రమణయ్య చెప్పారు. కదిరి, పర్యాయాలు, మడకశిర, హిందూపురం నియోజకవర్గాలలో రైతులకు సబ్సిడీ మీద శాస్త్రవిత్తనాలు పరపరా చేయనున్నారు. ఈ సీజనులో 2700 క్వింటాల విత్తనాలు సబ్సిడీ చేయగలన్నారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, నవంబరు 27:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

నియ్యం:	
మసూరి పొట్టి	రు. 390-00
కొత్తది	రు. 280 00
హంస కొత్తది	రు. 275-00
పొడవి	రు. 290-00
తొన్నలు తెల్లది	రు 230-00
పచ్చది	రు. 140-00
మొక్కజొన్నలు-పసర్	రు. 170-00
రాగులు	రు. 130-00
పప్పులు	రు. 150-00
గోధుమలు:	
పప్పి	రు. 360-00
పర్పతి	రు. 235-00
అముదాలు	రు. 290-00
నువ్వులు	రు. 850-00
ఎండుమిరప పన్నది	రు. 1200-00
దొడ్డది	రు. 780-00
పసుపుకొమ్ములు దొడ్డది	1180-00
కొట్టది	రు. 1400-00
ఉల్లిపాయలు	రు. 160-00
ధనియాలు	రు 800-00
చింతపండు	రు. 950-00
బెల్లం	
అనకాపల్లి రకం	రు. 425-00
తామాపాడు	రు. 360-00
పూరగాయలు 10 కేజీలధర	
హిస్సాంగంజ్:	
బంగాళాదుంపలు	రు. 18-00
ఉమాటోలు	రు. 16-00
బెండకాయలు	రు. 25-00
వంకాయలు	రు. 16-00
పచ్చిమిర్చి	రు. 12-00
మీర్‌పేటమండీ	
బంగాళా దుంపలు	రు. 18-00
ఉమాటోలు	రు. 20-00
బెండకాయలు	రు. 22-00
వంకాయలు	రు. 23-00
పచ్చిమిర్చి	రు. 10-00
పండ్లమార్కెట్ ధరలు:	
అరటి (పచ్చది) గెలకు	రు. 32-00
నారింజ	రు. 60-00
పపాయా	రు. 30-00
యాపిల్ (100కి)	
రాయల్ డెలిషియస్	రు. 150-00
సుపారా	రు. 70-00
ద్రాక్ష	
అనాబషాహి	కె. జి. రు. 6-00

కేంద్రంపై రాష్ట్రం కుంటిసాకులు: బి. జె. పి. విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27

దుర్భిక్ష ప్రాంతాల్లో మంచి నీటి సౌకర్యం కల్పించడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అవమానకరంగా కేంద్రంపై నుంచి సొమ్ములు చెబుతోందని కేంద్రం కోరులు యిచ్చినా వాటిని ఖర్చు చేయడానికి తగిన పనులు రాష్ట్రప్రభుత్వం కాగితాలు లేవని, కానన సభలో భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీ సి. హెచ్. విద్యాసాగర్ రావు నేడక్కడ విమర్శించారు.

వందయితీ రాడ్ శాఖ మండ్రగామిణ మంచినీటి సరఫరా విభాగాన్ని తీసివేసి గ్రామీణ నీటి సరఫరాను ప్రత్యేక శాఖగా చేయాలని శ్రీ విద్యాసాగర్ రావు కోరారు.

ఇదివరకు ముఖ్యమంత్రులు జిల్లా వారి సభల సమావేశాలకు హాజరయ్యేవారని, అందువల్ల జిల్లాల సమస్యలు తెలుసుకునే వీలు వుండేది. శ్రీ ఎన్.టి.ఆర్. ఆ పద్ధతికి తిలోదకాలు ఇచ్చారని శ్రీ విద్యాసాగరరావు అన్నారు. దీని కార్మికుల సంక్షేమానికి ఉద్దేశించబడిన విధి రాష్ట్రములో వినియోగించబడలేదని. ఈ నిధి కింద ఎంతసమాలు అవుతున్నదీ రాష్ట్రప్రభుత్వం సూచించి చెయ్యాలని అయన కోరారు.

తెలుగు గ్రామీణ క్రాంతిపథం పనులు ఉగాదినాటికి పూర్తిచేయాలని ఆదేశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 27:

"తెలుగు గ్రామీణ క్రాంతిపథం" చేపట్టే పనులను వచ్చే ఉగాది నాటికి పూర్తి చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికారులకు తాఖీదు జారీ చేసింది.

ఈ పథకం క్రింద పనులు 1986 జనవరి 14వ తేదీ సంక్రాంతి నాడు ఆరంభమవుతాయి. ఏప్రిల్ 10వ తేదీ ఉగాది నాటికి ఆ పనులను పూర్తి చేయాలని ఈ నెల ఇక్కడ 20న జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చించిన అనంతరం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ పథకం క్రింద గ్రామాలలో రోడ్లు, మోరీలు, కాలువలు, ప్రాథమిక పాఠశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి భవనాల నిర్మాణం, అటవీ పెంపకాలు, పశువుల, పిల్ల కాలువల త్రివ్వడం తవ్వడం పనులు చేపట్టడం జరుగుతుంది.

ప్రజల నుండి ఈ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు మండల రెవెన్యూ అధికారులకు దీనంబరు 10వ తేదీకి అందాలి, ఆ పని అవసరాన్ని, విలువను పరిశీలించిన అనంతరం మండల రెవెన్యూ అధికారి ఈ ప్రతిపాదనలను దీనంబరు 10వ తేదీ లోగా దాఖలు చేస్తారు.

ఈ ప్రతిపాదనలను జిల్లా ప్రణాళికా బోర్డులు పరిశీలించి, జనవరి 10 వ తారీఖుకి ఆ పనులకు తు జూడుఇస్తారు. లోపుగా చేసిన పనులు పథకాంతరానికి ప్రారంభమై ఉగాదినాటికి పూర్తి అవుతాయని ప్రభుత్వం ఒకప్రకటనలో తెలిపింది

ఈ పనులకు జాతీయ గ్రామీణఉపాధి కార్యక్రమం, గ్రామీణ భూమిలేని వారికి ఉపాధి గ్యారంటీ కార్యక్రమాల నిధులను వినియోగించడం జరగదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

అయ్యవారి పోలీసు స్టేషను ఏర్పాటు

మిర్యాలగూడా, నవంబరు 27:

మిర్యాలగూడలో 15 మంది పోలీసులు, ముగురు హెడ్ కానిస్టేబులు, ఒక ఎ. ఎస్. ఐ, ఒక ఎస్. ఐ, లతో గ్రామీణ పోలీసు స్టేషను ఏర్పాటు చేస్తున్నట్లు డి. ఎస్. పి. శ్రీ బాబుదేవరెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులోని క్వాంటేన్ భవనంలో దీనిని ఏర్పాటు చేస్తారు. పట్టణ పోలీసు స్టేషను సాయిని పెంచుతున్నామని కూడా అయన వెల్లడించారు.

వరంగల్, నవంబర్ 27:

వేగంగా వెళ్ళే మోటారు సైకిలు ఢీకొని 10 ఏళ్ళ బాలుడు మరణించింది. స్థానిక రైల్వే గేటు ప్రాంతంలో ఈదుర్ఘటన జరిగింది.(వి)

సాగర్ నీటిసరఫరా అపరాధు

మిర్యాలగూడా, నవంబరు 27:

నాగార్జునసాగర్ ఎడమ కాలువను ఫిబ్రవరి 10 వ తేదీ నుండి మూసివేస్తే సుమారు 10వేల ఎకరాల చెరువులకు నీటి సరఫరా ఆగిపోతుందని చెరువు ఉత్పత్తిదార్ల సంఘ అధ్యక్షుడు శ్రీ డి. శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తంచేశారు.

చెరువు నింపడం కాపాడటానికి యిప్పటి నుండే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన ఎడమ కాలువ ఒకటి, అయిదు, అరు బ్రాంచుల కింద పొలాలకు నీటి సరఫరా నిరాటంకంగా జరిగేటట్లు చూడాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ జానారెడ్డికి సమర్పించిన వినతి పత్రంలో అయన కోరారు.

ఫిబ్రవరిలో రాబోవు మూసివేసిన తరువాత దేవులపల్లి రిజర్వాయరు నింపటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఒకటవద్దాలకు హాలియా వద్ద ఉక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన రెగ్యులేటరుకు తలుపులను వేయకపోవటం వలన మూడు నీజన్లనుండి నీరు సక్రమంగా అందటంలేదని అయన తెలిపారు.

అరవ బ్లాకు కింద వున్న చెరువు తలకు 71వ కిలో మీటరు వద్దనున్న రెగ్యులేటరు ద్వారా నీరు సరఫరా చేయాలని శ్రీ శ్రీనివాసరావు మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పోలీసు స్టేషను ఏర్పాటు

మిర్యాలగూడాలో 15 మంది పోలీసులు, ముగురు హెడ్ కానిస్టేబులు, ఒక ఎ. ఎస్. ఐ, ఒక ఎస్. ఐ, లతో గ్రామీణ పోలీసు స్టేషను ఏర్పాటు చేస్తున్నట్లు డి. ఎస్. పి. శ్రీ బాబుదేవరెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులోని క్వాంటేన్ భవనంలో దీనిని ఏర్పాటు చేస్తారు. పట్టణ పోలీసు స్టేషను సాయిని పెంచుతున్నామని కూడా అయన వెల్లడించారు.

బుంతౌల పంపిణీ

కదిరి, నవంబరు 27:

కదిరి స్టేటుబాంకు వారు పురపాలక సంఘంలో పనిచేస్తున్న 61 మంది హరిజనులకు రు. 600 వంతున రుణాలు యిచ్చారు. ఈ మొత్తాన్ని నెలకు రు. 60 వంతున తిరిగి చెల్లించాలి.

డి.టి.ఆర్. కింద నాలుగురాంపర్తిలో ముగ్గురికి రు. 1000 వంతున రాయల నేత, దీనికొట్టుల నిమిత్తం అందించినట్లు బాంకు మేనేజరు తెలిపారు. స్థానిక ప్రయివేటు డాక్టరు నెలకొల్పబోయే ఎక్స్‌రే క్లినిక్ నిమిత్తం రు. 68 వేలు మంజూరుచేసినట్లు అయన తెలిపారు.

ఎన్టీఆర్ కుమార్తె వివాహం

హైదరాబాద్, నవంబర్ 27

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు కుమార్తె ఉమామహేశ్వరికి కోయంబత్తూరుకు చెందిన శ్రీ వి. రాజన్ కుమారుడు నరేష్‌తో నేటి రాత్రి వైభవంగా వివాహం జరిగింది.

గచ్చిబౌలిలోని "తెలుగు విజయం" ప్రాంగణంలో జరిగిన ఈ వివాహానికి వేలాది మంది ప్రజలు, అధికారులు, అనధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయినారు.

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్, కేంద్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య, రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్ జోషి తదితరులు ఈ వివాహానికి హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

ప్రముఖ సినిమా నటులు గుమ్మడి, చిరంజీవి, కృష్ణంరాజు, దాసరి నారాయణ రావు తదితరులు కూడ వివాహానికి హాజరయినారు.

ప్రయివేటు విద్యా సంస్థల రిట్ స్వీకరణ

హైదరాబాద్, నవంబరు 27:

ప్రయివేటు యాజమాన్యాల సర్వీసులలో వున్న అన్ ఎయిడెడ్ పాఠశాలలో బోధనా రుసుము తగ్గింపుకూర్చ పనులు చేస్తూ ప్రయివేటు విద్యా సంస్థల సమర్పించిన రిట్టును రాష్ట్ర హైకోర్టు స్వీకరించింది.

గ్రహాంతర నాగరికతకోసం లక్ష గంటలు గాలించి గ్రహించింది శూన్యం

న్యూఢిల్లీ, నవంబర్ 27

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన రేడియో టెలిస్కోపులను ఉపయోగించి ఏడు దేశాలు 20ఏళ్ళపాటు గ్రహాంతర నాగరికతను వెతకడానికి కృషిచేశాయి. అయితే ఫలితం మాత్రం శూన్యం, భూవరిధిని దాటి ఇతరత్రా విజ్ఞాన పరిశోధనా పథకం (సేతి) కింద ఈకృషి జరిగింది.

ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయ జగోళశాస్త్రజ్ఞుల సంఘం సమావేశాలకు హాజరయిన టోనీ విశ్వవిద్యాలయ శాస్త్రజ్ఞుడు డాక్టర్ మైకేల్ పాపాగియూనిస్ ఈ విషయం వెల్లడించాడు.

"బజెముప్పైవేల గంటల పాటూ విశ్వంతరరాశాన్ని గాలించినదిలిపెట్టాం. కాని కనుక్కున్నదేమీ లేదు" అని అయన వ్యాఖ్యానించాడు. 1960లో ప్రారంభమయిన సేతి పథకపలితాలను సమీక్షిస్తూఅయన వ్యాఖ్యానం చేశాడు.

"ఇదంతా నిరాశా నిస్పృహలను కలిగిస్తున్నప్పటికీ ఈ పథకాన్ని కాయు పదిలపలుచుకోలేదు" అని అయన తెలియచేశాడు.

ఈ పథకంలో కొత్తగా జపాన్ చేరడంతో సూపర్ కండక్టింగ్ పద్దులవంటి సాంకేతిక ఉపయోగాలతో కితీసుకుపోవడంతో పరిశోధనకు కొత్తపూపు వచ్చింది. ఈ పరిశోధన ఈ శతాబ్దంపరకు కొనసాగుతుందని అయన తెలిపాడు.

ఇప్పుడు చేపట్టిన పరిశోధనా విజయావకాశాలను గురించి ప్రస్తావిస్తూ అది తెలుసుకోవాలంటే ఏకైక మార్గం పరిశోధనను కొనసాగించడమే అని అయన సమాధానమిచ్చాడు.

"విశ్వం పరిధి పూహించనంత పరిమాణంలో వుంది. దీనిలో పదిలక్షల వంతు మాత్రమే ఇప్పటిదాకా గాలించగలిగాం" అని అయన అన్నాడు. "ఇది కాదనీ లాంటిది, గెలవాలంటే టిక్కెట్టు కొనాలి మరి" అని అయనచమత్కరించాడు.

"భూగ్రహంలో ఉన్నట్లుగానే నాగరికత విశ్వంతరంగాలలో ఎక్కడ ఉన్నా మిగిలిన నక్షత్రాలతో సంప్రతింపులు జరిపే పరిస్థితిలో వుండాలి" అనిఅయన భావిస్తున్నాడు.

"24 వేల శాంతి సంవత్సరాల దూరంలోవున్నమూడులక్షలనక్షత్రాలకు మా రేడియో టెలిస్కోప్ ద్వారా కొంత కాలంక్రితం మేం సందేశాలుపంపాం" అని అయన చెప్పాడు.

గ్రహాంతర నాగరికతఉన్నదో లేదో కూడా తెలియదు. శకలం ఊహాగానాల ఆధారంగానే ఈపథకం నడుస్తున్నది. "ఒకవేళ అని ఉండి ఉంటే ఎలా వుంటాయి? సంప్రతింపులు ఎలా జరుపుతాయి? ఏ ప్రిక్వెన్సీలో వాటిని ప్రసారం చేస్తాయి? అప్పు ప్రశ్నలకు జవాబు మావద్దలేదని అయనచెప్పాడు.

"శాంతికిరణాల ద్వారాగానీ రేడియో తరంగాల ద్వారాగానీ ఎక్స్‌రేలద్వారా ఇన్‌ఫ్రారెడ్ తరంగాలద్వారాగానీ అవి సంప్రతింపులు జరిపే ప్రయత్నాలు చేస్తూ వుండేవుండవచ్చు, లేదా అంతరిక్షనౌకల్లో నక్షత్రమార్గంలో వయవినూ వుండవచ్చు. వీటినన్నింటినీ మేం పరిశోధించాల్సి ఉంది" అని శ్రీ పాపాగియూనిగ్ అన్నారు.

అంతరిక్షయుద్ధం : వెంకట్రామన్ ఆందోళన

శాంతినికేతన్, అక్టోబరు 27 :

అణుయుద్ధ వాతావరణం ప్రమేణా నెలకొనడం పట్ల ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ విచారం వ్యక్తం చేశారు. అటువంటి యుద్ధం ప్రపంచాన్ని నిర్జీవ ఎడారి రాగా మార్చివేయగలదన్ని ఆందోళనను అయన వెలిబుచ్చారు.

వారం రోజుల పాటు జరుగనున్న విద్యాభవన్ వజ్రోత్సవాలను అయన నేడక్కడ ప్రారంభించారు. గాంధీ రిక్రియేషన్ సెంటర్‌లో జరిగిన శాంతి సందేశాలు ప్రపంచ ప్రజల దృష్టి వాతావరణాల పరి చాయి. ఇటీవల ప్రెస్స్ కూడా అంతరిక్ష యుద్ధాన్ని విరసించింది" అని శ్రీ వెంకట్రామన్ ఉద్ఘాటించాడు.

సైనిక దేశాలు ఎగిరా నిలిపి పోయేటట్లు కనిపిస్తున్నాయని అయన అన్నాడు. ప్రపంచ మంతా అణు నిరాయుధీకరణకు అనుకూల వాతావరణం ఏర్పడుతున్న దశలో అంతరిక్ష యుద్ధ ప్రమాద అవకాశాలు ఈ వాతావరణాన్ని దెబ్బతీసేటట్లు కనబడుతున్నాయని అయన చెప్పాడు.

గూఢచారి ఆరోపణపై అమెరికా ఉద్యోగి నిర్బంధం

వాషింగన్, నవంబరు 27 :

అమెరికా దౌత్య భద్రతాసంస్థ మాజీ ఉద్యోగి రోనాల్డ్ పెల్టన్‌ను రష్యావారికి కీలక సమాచారం అందించిన అరోపణలపై నిర్బంధించారు. అతడిని రష్యా గూఢచారి అధికారి శ్రీ యురెంకో గుర్తించాడు. పెల్టన్ 1 80 నుంచి అమెరికా రక్షణ రహస్యాలను అందించినందుకు 80వేల డాలర్లు పొందాడు.

ఈ విషయాన్ని ఎఫ్.బి.ఐ. డైరెక్టరు శ్రీ విలియం వెబ్‌స్టర్ కూడా ప్రకటించాడు, ఒక విదేశానికి రక్షణ సమాచారాన్ని సేకరించి, అందించినందుకు పెల్టన్‌ను నిర్బంధించినట్లు వెబ్‌స్టర్ ప్రకటించి ఒకరు తెలిపారు. శ్రీయురెంకో ఎడ్వర్డ్‌హోవడ్డ అనే గూఢచారిని కూడా గుర్తించాడు.

అంతరిక్షంలో వదలడానికి ఎం.ఎస్.విఎల్.సిద్ధం

బెంగళూరు, నవంబరు 27 :

రాకెట్ మోటార్ మూడవ దశతో స్థిరంగా రాకెట్‌ను బయటికి నెట్టడంలో శ్రీహరికోట అంతరిక్ష పరిశోధనా కేంద్రం గొప్ప పరిశోధన చేసింది, ఎ.ఎస్.ఎల్.వి. ప్రయోగానికి సిద్ధం చేశారు,ఇప్పుడు ఎ.ఎస్.ఎ.ఎల్.వి.ను అన్ని విధాలా పరిశీలించడం పూర్తయింది. ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి వంపే కార్యక్రమం డిసెంబరు నాటికి పూర్తవుతుంది. 16 మార్చి–ఏప్రిల్ మధ్య కాలంలో అకాశంలోకి వదలుతారు.

కలప అక్రమ రవాణా: ఎస్. పి. వ్యాస్ వివరణ

విజయవాడ, నవంబర్ 27 :

26–11–85 ఉదయం పత్రికలో "కదలని ఓ కలప లారీ కథ" శీర్షిక క్రింద పడిన వార్తపై ఎస్పీ శ్రీ కె.వ్యాస్ ఒక వివరణ ఇస్తూ అక్రమ రవాణాకి గాని అటవీ శాఖ వారిచే స్వాధీనం చేసుకోబడిన లారీతో గాని తనకు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు.

8–11–85న తానెల్లెందులోని అటవీ శాఖవారి డిపోలో బహిరంగ వేలంలో పేరు కలప కొని పాట మొత్తంలో వాగ్దానం చెల్లించినపని దానిని అసరాగా తీసుకుని, ఎవరోకనని అక్రమపాలు చేయడానికి కట్టుకథ అల్లారని అయన పేర్కొన్నారు.

కలప కొనుగోలుకు సంబంధించిన లావాదేవీలు ఇంకా పూర్తిచేసి, వరకును అటవీ శాఖ వారిచే వర్కిట్లపై రవాణా చేసుకోవలసి వున్నదని అయన వివరించారు.

సుమారు లక్షరూపాయల విలువచేసే కేటు. కలపనుఅక్రమంగా రవాణాచేస్తుండగా అమ్మం జిల్లా అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్నట్లు అక్రమిత ప్రకటించింది.

ఈ నెల 18వ తేదీ రాత్రి జిల్లా అటవీశాఖాధికారి శ్రీ కె.ప్రభాకరరావుకు వ్యక్తంతో గస్తీ కాస్తుండగా, ఆ లారీ పట్టుబడిందని. లారీ వెనుక వస్తున్న జీపులో ఒక సబ్ ఇన్స్‌పెక్టరు వద్ద శ్రీ వ్యాస్ పేరిట సర్కిట్ ఉన్నదని దానిలో లారీ కొత్తగూడెం నుంచి బయలు దెరినట్లుగా ఉన్నదని. ఆ వార్త వివరించింది.

ఇల్లెందులో రెండు లాట్ల కేటు కలప ఖరీదు చేయబడింది. అనవాయితీగా ప్రతి నెల జరిగే వేలంపాట లేకుండానే కేటాయింపు జరిగిందని. సుమారు రూ. 10 వేలు విలువచేసే కేటు రూ. 18 వేలకే కేటాయింపబడిందని. 18 వ వెలవు దినం కావడంతో తర్వాత మిగిలిన సొమ్ము చెల్లిస్తారని కొత్తగూడెం అటవీ శాఖాధికారి ఇల్లెందు రేంజర్‌కు నమ్మచెప్పి లారీలో వేయించారని ఒక లాటు కలప ఎక్కించడంతో పాటు రూ. 60 వేలు విలువైన 10 బస్తా దుంగలను కూడా లారీలో ఎక్కించారని ఆ వార్త వివరించింది. ఒక లాటు అక్కడే ఉంచే పారరు.

అక్రమ రవాణాపై సంబంధించి ఇవ్వబడిన 18 మంది పారెస్ట్ రేంజర్లకు మెమోలు ఇవ్వబడ్డాయని. కొత్తగూడెం అటవీ శాఖ అధికారి అదేకాలతో ఈ రవాణా జరిగిందని, ఒక రేంజరను సస్పెండు చేసారని, ఆ వార్త వివరించింది.

విశ్వంలో 80 శాతం చీకటి

న్యూఢిల్లీ, నవంబరు 27 :

విశ్వం తరాళంలో 80 శాతం చీకటిగా, కళ్ళకు కనబడకుండా ఉంటుందని మనం అనుకున్న దానికంటె, విశ్వం ఎక్కువ వికాలమైందని డా. వెరా రూబిన్ అనే అమెరికా ఖగోళ శాస్త్రజ్ఞురాలు తెలియ చేశారు. అమె ఇక్కడ జరుగుతున్న అంతర్జాతీయఖగోళశాస్త్రజ్ఞుల మహాసభల తుది రోజు మాట్లాడుతూ ఖగోళ శాస్త్రజ్ఞులకు తనవరకుకూడా ఎంతో పదార్థాన్ని విశ్వం దాచుకొందని అమె చమత్కరించారు. నక్షత్రసమూహం యొక్క తరవేగ గమనాన్ని బట్టి ఈ చీకటిలో ఉండే పదార్థాన్ని ఇటీవల తెలుసుకోవడం జరిగిందని అమె చెప్పారు

నక్షత్రాలు వేగంగా పరుగెత్తడంవల్ల గుంపు చెదిరిపోకుండా వాస్తవానికి అని పించవచ్చు. విశ్వం లోని చీకటి పదార్థం యొక్క గురుత్వాకర్షణ శక్తి వల్ల నక్షత్రం విడుదుదగ్గరగా చేరివుంటాయని కూడా చెప్పలేమని అన్నారు. విశ్వరూపం తెలుసుకోవడం కష్టమనిదానికి కారణం విశ్వాంతరాళంచీకటి దట్టంగా ఉండడం వల్ల అది దృష్టి గోచరం కాదు, టెలిస్కోపుల వల్ల కూడా సాధ్యం కాదు. గోళాకారంగా కొన్ని పదార్థాలు ఉన్నాయి. అనిశాంతిని ప్రసరించవు, కాంతి కనబడని చోట ద్రవ్యరాశి వుంటుందని. అమె అన్నారు ఈ కనబడని ద్రవ్యరాశి నక్షత్రపీఠాలను అవరించి వుంటుందని ఆ ఘ సాంద్రతలో గోళాకారంగా. నక్షత్రమండలాలికి బయటనే కాని లోన వుండదని అమె తెలియజేశారు.

నేటి సమాజానికి కొరడాదెబ్బ మారెప్ప పెళ్ళి

అలూరు, నవంబరు 27

వరకట్న దురాచారం పెగలు పొగలు కక్కుతున్న ఈ సమాజాన్ని కొరడాతో జరిపించినట్లు మారెప్ప వివాహంజరిగింది.

అయితే కోయజాతికి చెందిన మారెప్ప కులసంప్రదాయం ప్రకారం తన అత్త కూతురైన మారెక్కకు తొమ్మిదిరూపాయలు "కన్యాశుల్కం" చెల్లించాడు, వధువు తల్లిదండ్రుల నుండి వేలాదిరూపాయలు కట్నం పుచ్చుకుంటూ బతాయిల కోసం అడకూతుళ్ళను నడివదహసం చేస్తున్న మగపహారాజులకు బుద్ధిచెప్పేలాగ "కన్నెకట్నం" ఎదురిచ్చాడు మారెప్ప. మారెప్ప పదోతరగతి చదివాడు. ఒక ప్రభుత్వసంస్థలో పనిచేస్తున్నాడు కూడా.

ఇందుకు వివాహం దూరం చేసుకోకూడదనే ఉద్దేశంతో తాను కన్యాశుల్కం తొమ్మిదిరూపాయలు చెల్లించి వివాహం చేసుకున్నానని మారెప్ప చెప్పినట్లుగా పోలీసులకి పట్టిన ఇతర యువకులమధ్యలో మాదిరిగా కాకుండా, అర్భాటాలు లేకుండా ఒక వ్యక్తి హోమ్యోపతియం, తిలా మోస్తూంటగా సినిగీతాలు పాడుకుంటూ బందువులు పెళ్ళి జరిపించాడు. కాని బందువుకు పదూపరుల తల్లిదండ్రులు "మందు"కు కొంత ఖర్చు చేశారు. ఏమైనా మారెప్ప మారెక్కల వివాహంనుండి నేటి యువకులు గుణపాఠం నేర్చుకుంటే ఎందరు అడకూతుళ్ళకుకలు బుగ్గిపాలు కాకుండా వుంటాయో కదా! (సం)

నిస్వార్థ సేవకుడు వై.బి. చవాన్

న్యూఢిల్లీ, నవంబరు 27 :

ప్రముఖ మహారాష్ట్ర నాయకుడు శ్రీ వై. బి. చవాన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా అనేక మంది నాయకులు ఘన నివాళులు అర్పించారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా, కేంద్ర రక్షణ మంత్రిగా, విదేశ వ్యవహారాల మంత్రిగా పనిచేసిన శ్రీ చవాన్ పేదల ఉద్ధరణకు, ప్రజల సేవకు అంకితమైన నిస్వార్థిస్టు అని ఉపరాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్ అన్నారు.

శ్రీ చవాన్ స్మారక సంచికను ఆవిష్కరిస్తూ దేశం అయన చేసిన నిస్వార్థ సేవను జ్ఞాపకం వుంచుకునే విధంగా అయన పేర ఒక సంస్థను నెలకొల్పాలని ఉపరాష్ట్రపతి అన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై స్థాయీ సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 27

జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను పరిశీలించేందుకు జి.ఎ.డి(పబ్లిక్ రిలేషన్స్) కార్యదర్శి అధ్యక్షుడుగా రాష్ట్ర ప్రభుత్వం ఒక స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేసింది. జర్నలిస్టులు వృత్తిపరంగా తరచు ఎదుర్కొనే ఇతర సమస్యలను కూడా ఈ కమిటీ పరిశీలనకు నివేదించవచ్చు.

భారత వర్కింగ్ జర్నలిస్టులసమాఖ్య కార్యదర్శి శ్రీ ఎ. ప్రభాకరరావు, ఇండియన్ ఈస్టర్న్ న్యూస్ పేపర్ల సొసైటీ అధ్యక్షుడు సూచించిన వార్తా పత్రికల పేనెల్‌మెంట్ ప్రతినిధి ఒకరు, సమాచార శాఖ డైరెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉంటారు, కార్మిక శాఖ ఎస్‌ఎస్‌ఐసియో సంయుక్త కార్యదర్శి అదనపు సంయుక్త కమీషనర్ కమిటికి మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు.

తిరుపతి తిరుగళ్ళు

ఉదయం 9 పెరిస్కూల్, 12–00 48 ఉన్నత విద్య 6–30 హరికథ. పిల్లల కార్యక్రమం జానపద గీతాలు, కుటుంబసంక్షేమం ఉగ్గుకథ వార్తలు వి. హెచ్. పి. వి. కార్యాగారం కార్మిక మంత్రి శ్రీ ఇంగువారెడ్డితో ఇంటర్వ్యూ, చిత్రలహరి, జాతీయ కార్యక్రమం.

ADMISSION IN DIPLOMA COURSE

Admission for first year Diploma is open upto 5th December, 1985. See personally undersigned at Kandhar, Dist. Nanded in Maharashtra.

SHIVRAM PAWAR, Secretary,
(Phone No. Kandhar.61)
Gramin Polytechnic, Nehrunagar, Nagalgaon.
Tq. Kandhar, Dist. Nanded (Maharashtra).

తెండరు

మసిగండి గ్రామ పంచాయితికి పిలిచ్చు తంపెసీగాని మైనూరు తంపెసీగాని 4 అ. పొడవు వూర్తి సెట్టుతో (8) ట్యూబులైట్లు సరవరా చిమిత్తం 4–12–85లోపుగా టెండర్లు సర్పంచుకు అందజేసుకొనవచ్చును. వివరములకు సర్పంచును సంప్రదించగలరు.

సర్పంచు
మసిగండి

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

హైద్రాబాద్ వద్ద డి.ఆర్.డి.ఎల్ నివాస వసతి సముదాయమునకు మరియు డిఆర్ డిఎల్ యొక్క కంటాన్మెంట్ డ్రైవర్లకు గాను హాస్ డిఎస్‌సి ప్లాటూన్‌నకు వసతి ఏర్పాటు చేయుటకై అమోదించబడిన తగిన తరగతికి చెందిన కాంట్రాక్టర్లనుండి దరఖాస్తులను చీఫ్ ఇంజనీర్ (ప్రాజెక్టు) ఆర్&డి, సికింద్రాబాద్–500003 వారిచే కోరబడుచున్నవి. అంచనా బడీదు రూ. 19,00,లక్షలు. దరావత్తు సొమ్ము రూ.23500 మిగతా వివరాలకు తేది. 27–11–85 నాడు ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683 (1508) 85

42 వ రోజు

గమనిక : నేడు హైదరాబాదు దూరదర్శన్ వారి చిత్రలహరి కార్యక్రమంలో ఈ చిత్రంలోని పాటను చూసి ఆనందించండి.

సుభాష్ ఎ/సి–ముషీరాబాద్
2.30 6.00 9.00
కాకతీయ 35mm. ఎ/సి–వరంగల్
నటరాజ్ విశాఖపట్నం (ఉ. అటలు)
సుందర్ ఖమ్మం (ఉదయం అటలు)
రాధాకృష్ణ మహబూబ్‌నగర్
–శ్రీ లింగరాజ ధాయాచిత్ర

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

1984 యొక్క 68 ద్వారా సవరించబడిన 1894 భూ సేకరణ చట్టం లోని 4(1) సెక్షన్ క్రింద నోటిఫికేషన్

ప్రొసీడింగ్స్ ఆఫ్ ది జిల్లా కలెక్టర్, నల్గొండ.

Proc. No. D1/1542/83 తేది 22–7–1984

నల్గొండ జిల్లా. విట్యాల గ్రామం మరియు రెవెన్యూ మండలం నందు గల యీ క్రింది షెడ్యూలు దాలా భూములు ప్రజోపయోగానికు అనగా విట్యాల అగ్రికల్చరల్ మార్కెట్ యార్డు యొక్క క్రొత్త ఆఫీసు భవనంనకు మార్గం ఏర్పాటు చేయుటకు అవసరమై వుండని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందువల్ల

ఇందుకు సంబంధించి, 1923 భూసేకరణ చట్టంలోని XXXVIII ద్వారా సవరించబడిన 1894 వ భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 4(1) నందు గల క్లాసిఫికేషన్ ప్రకారం ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసులు యివ్వబడినవి. మరియు సదరు చట్టంలోని 4(2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుటకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ వారికి, వారి సిబ్బందికి మరియు పని వారలకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు ఇందుమూలంగా అధికారమిస్తూ, చట్టంలోని క్రింద 5–A సెక్షన్ క్రింద కలక్టరు విధులను నిర్వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగారు సదరు చట్టంలోని 3 (సి) సెక్షన్ క్రింద రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ వారిని, వారి సిబ్బందిని, మరియు పని వారలను నియమించినారు.

చట్టంలోని 17 వ సెక్షన్ లోని 4 వ సబ్–సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అవశ్యకతను దృష్టిలో వుంచుకొని, చట్టంలోని 5–A సెక్షన్ క్రింద గల నిబంధనలు యీ కేసు విషయంలో వర్తించవని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నల్గొండ. మండల్, విట్యాల. గ్రామం : విట్యాల

భూమి వివరణ సర్వే నంబరులో సహా	పిల్లమర్రి యజమాని లేదా అనుభవదారుడు పేరు	తీసుకొనున్న విస్తీర్ణం ఎక. సెంట్లు
487/2 మెట్ట	వి. నారాయణమూర్తి	2–29
486/2 మెట్ట	వి. నారాయణ మూర్తి	0–08½
192/2 మెట్ట	బద్విరాగ్ మాదరం టి. గోపాలరెడ్డి టి. రామరెడ్డి టి. నారాయణరెడ్డి	1–24
193/2A మెట్ట	టి. గోపాలరెడ్డి టి. రామరెడ్డి టి. నారాయణ రెడ్డి	3–19
193/2B మెట్ట	కె. సీతారామమ్మ	1–06
	మొత్తం ఎకరాలు	9–06½

(సం) జిల్లా కలెక్టర్,
నల్గొండ.

DIPR No. 3392/Adl/C2/85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన

1984 యొక్క 68 ద్వారా సవరించబడిన 1894 భూ సేకరణ చట్టం లోని 4(1) సెక్షన్ క్రింద నోటిఫికేషన్

ప్రొసీడింగ్స్ ఆఫ్ ది జిల్లా కలెక్టర్, నల్గొండ.

Proc. No. D1/10278/80. తేది. 9–7–80.

నల్గొండ జిల్లా. సూర్యాపేట రెవెన్యూ మండలం, పిల్లల మర్రి మరియు బద్విరాగ మాదరంలో గల ఈ క్రింది షెడ్యూలు దాలా భూములు ప్రజోపయోగంనకు అనగా ఏ. పి. హౌసింగ్ బోర్డు, హైదరాబాద్ వారిచే సామాన్య ప్రజలకు గృహములు నిర్మించుటకు అవసరమై వున్నదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నందువల్ల

ఇందుకు సంబంధించి, 1923 భూసేకరణ చట్టంలోని XXXVIII ద్వారా సవరించబడిన 1894 భూసేకరణ చట్టంలోని సెక్షన్ 4(1) నందు గల క్లాసిఫికేషన్ ప్రకారం ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలంగా నోటీసులు యివ్వబడినవి. మరియు సదరు చట్టం లోని 4(2) సెక్షన్ ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించుటకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ వారికి, వారి సిబ్బందికి మరియు పని వారలకు ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు ఇందుమూలంగా అధికారమిస్తూ, చట్టంలోని క్రింద 5–A సెక్షన్ క్రింద కలక్టరు విధులను నిర్వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ గవర్నరుగారు సదరు చట్టం లోని 3 (సి) సెక్షన్ క్రింద రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నల్గొండ వారిని, వారి సిబ్బందిని, మరియు పని వారలను నియమించినారు.

చట్టం లోని 17 వ సెక్షన్ లోని 4 వ సబ్–సెక్షన్ క్రింద యీ కేసు యొక్క అవశ్యకతను దృష్టిలో వుంచుకొని, చట్టంలోని 5–A సెక్షన్ క్రింద గల నిబంధనలు యీ కేసు విషయంలో వర్తించవని ఆంధ్ర ప్రదేశ్ గవర్నరు గారు ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : నల్గొండ. మండల్ : సూర్యాపేట. గ్రామం : పిల్లల మర్రి, బద్విరాగ్ మాదరం.

భూమి వివరణ సర్వే నంబరులో సహా	పిల్లమర్రి యజమాని లేదా అనుభవదారుడు పేరు	తీసుకొనున్న విస్తీర్ణం ఎక. సెంట్లు
632/2/ఎ	ముప్ప రామరెడ్డి. కోటగిరి సోమయ్య	0–01 0–04
	మొత్తం ఎకరాలు	0–05

(సం) జిల్లా కలెక్టరు
నల్గొండ.

DIPR No. 3384/Adl/C2/85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం,
హైద్రాబాద్ (R&B) రూరల్ సర్కిల్, హైద్రాబాద్

సి.టి.ఎన్. నెం. TS/TC/5831/84–147 తేది 14–11–85

ఈ క్రింది పనులకు గాను పేరు పొందిన సంస్థల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం లక్షలలో రూ.	టెండరుతో ఇ.ఎం.డి.	ఒప్పందం సమయంలో ధరావత్తు సొమ్ము డిపాజిట్
1.	నల్గొండ జిల్లా. వజీరాబాద్ సమీపంలో వజీరాబాద్–వజీరాబాద్ రోడ్డు మీద కి. మీ. 66 నందు కృష్ణా నదికి అడ్డంగా వంగివున్న సైటు వద్ద సొయిల్ ఎక్స్‌ప్లొరేషన్ కు గాను ఎక్స్‌ప్లొరేటరీ బోర్లు.	6.00	9,000/-	6,000/-

ఎ) టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది : 12.12.85
బి) టెండరు షెడ్యూళ్ల వారికి తేది : 16.12.85
సి) టెండరు అందుకొను తేది : 20.12.85
డి) టెండరు డాక్యుమెంట్ల ఖరీదు సెట్టు ఒకటికి– ఎస్.టి తో సహా : రూ. 52.50

ఇ) టెండర్ల స్థలము :– సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయము, ఆర్ & బి, రూరల్ సర్కిల్, బాల్కంపేట, హైద్రాబాద్.

ఎఫ్) అర్హత మరియు ఇతర వివరాలు టెండరు నోటీసు ప్రకారం ఉండును. దీనిని ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో ఏ పని రోజున నైనా పొందవచ్చును.

జి) కాంట్రాక్టు స్వభావం : ఎల్.ఎస్.

(సం) సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆర్ & బి

DIPR No. 5413/C2/Adl/85

వేలం నోటీసు

నెం. J–12012/13/85–PUR–1: డిఫెన్స్ గ్రైండింగ్, ఆంధ్రా రోలర్ ఫ్లోర్ మిల్స్, 9–4–80 బార్సన్. 2 లాన్సర్ రోడ్. హైద్రాబాద్ వద్ద సందులో ప్రోగై వున్న సుమారు 200 మెట్రిక్ టన్నుల గోధుమ రిజెక్షన్‌ను "ఉన్నదున్నట్లు" పద్ధతిపై చీఫ్ డైరెక్టర్ ఆఫ్ సర్వేజ్, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ & సివిల్ సప్లయిస్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్, ఆర్మీ సర్వేజ్ ఆర్గనైజేషన్, న్యూఢిల్లీ వారిచే భారత రాష్ట్రపతి తరపున వేలంలో తేది. 9–12–85 ఉ. 11.00 గం.కు అమ్మబడును. విజయం పొందిన పాటదారుడు (ఆ) పాటల మొత్తంలో 25% సుదరావత్తు సొమ్ము క్రింద సగదుగా చెల్లించి, మిగతా మొత్తంను వేలంరోజు నుండి ఆదనపరిధోజులలోగా చెల్లించవలెను. విజయం పొందిన పాటదారుడు, మొత్తం సొమ్మును చెల్లించి, వేలం రోజు నుండి 18 పని రోజులలోగా రిజెక్షన్‌ను తీసుకొని పోవల్సి వుండును. ఇతర షరతులు మరియు నిబంధనలు వేలం సమయంలో తెలియజేయబడును.

davp 589/304/85

డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీస్

(హౌసింగ్) వారి కోర్టునందు
ఆం. ప్ర. హైద్రాబాద్.

ARC. No. 91 of 1985

Between

పి. వి. వెంకటరెడ్డి –వాది

మరియు

ది జాబ్లీ హిల్స్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్–ఇది సెక్రటరీ హైద్రాబాద్ & మరొకరిచే ప్రతివిద్యం వహించబడుచున్నది. –ప్రతివాదులు,

To,
శ్రీ వి. రాజేశ్వరరావు,
నెం. 60/M–11. సంజీవరెడ్డినగర్ కాలనీ, హైద్రాబాదు–500038.
(పోట ప్రతి వాది)

పై కేసు మీ హాజరు నిమిత్తం తేది. 4–12–85 సా. 4 గం.కు వాయిదా వెయబడినదని తెలియజేయడమైనది. పైన చెప్పిన తేది & సమయంలో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరుకావలెను. లేనిచో కేసువిషయం మీ పరోక్షంలో నిర్ణయించబడును.

(కోర్టు ఉత్తర్వులతో)
(సం) శ్రీమతి. కె. శేషరాజ్యం,
వాది తరపు అడ్వకేటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నమూనా 2–ఎ

ఈ క్రింద షెడ్యూలులో నిర్దిష్టపరచిన నల్లగొండ జిల్లా, తాలూకా దేవరకొండ కేసంనేనిపల్లి గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే శ్రీశైలము ఎడమగట్టు కాల్వ నిమిత్తము అవసరమయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావించినందున 1923 భూసేకరణ (సవరణ చట్టము) 1923లో 38 వ చట్టం ద్వారా సవరించిన విధముగా ఉంటే 1894 భూసేకరణ చట్టములోని 4వ విభాగపు (1)వ ఉప విభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము అందుకు సంబంధించిన వారందరి ఎదుట కి మిత్తము ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు, చట్టంలోని 4వ విభాగపు (2)వ ఉప విభాగము ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు ప్రత్యేక ప్రత్యేక డిప్యూటీ కలక్టరు (భూసేకరణ) శ్రీశైలము ఎడమగట్టు కాల్వ దేవరకొండను అయిన సబ్బందికి, పనివారికి ఇందు మూలముగా అధికారమిస్తున్నారు.

(ఎ) ఆ చట్టం లోని 3వ విభాగపు (సి) ఉప విభాగము క్రింద ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ప్రత్యేక డిప్యూటీకలక్టరు(భూసేకరణ)శ్రీశైలము ఎడమగట్టు కాల్వ దేవరకొండను ఆ చట్టంలో 5ఎ విభాగము క్రింద కలక్టరు కార్యములను నిర్వర్తించేందుకు ఇందుమూలముగా నియమిస్తున్నారు.

(బి) ఆ చటంలోని 17వ విభాగము 4వ ఉప విభాగము క్రింద ఈ విషయములో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరము ఉన్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5ఎ విభాగము నిబంధనలు ఈ విషయానికి వర్తించరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షరా : 1) జరూరు నిబంధనను అమలుపరచినపుడు (ఎ) విభాగాన్ని వదలివేయాలి, 2) జరూరు నిబంధనను అమలుపరచినపుడు (బి) విభాగాన్ని వదలివేయాలి.

షెడ్యూలు

గ్రామము : కేసంనేనిపల్లి తాలూకా : దేవరకొండ జిల్లా : నల్గొండ

| సర్వే నెంబరు | పట్టాదారు లే

ఉత్తరకాండ

—యమిళిల పద్మనాభస్వామి.

4వ సర్గ

తం రాక్షసాత్మజం చక్రే దూరులేవ వయస్వినం
ఆ శిశువును తల్లితో సమానమైన వయసు కలవాణ్ణిగా చేశాడు.
అమరంచైవ తం కృత్వా మహాదేవోఽపి తిరోఽవ్యయః 29
పురమాకాశగం ప్రాదా ల్పార్వత్యాః ప్రియకామ్యయా
అలాగే మహాదేవుడా రాక్షసుణ్ణి అమరుణ్ణి చేశాడు. గగన గమనమైన పురం ఒకటి పార్వతి ఇష్టముపై వానికి ఇచ్చాడు.
ఉమయాపి వరో దత్తో రాక్షసానాం నృపాత్మజః 30
సద్యోఽపి అద్భిరక్షస్య ప్రసూతి స్సద్మనీవచ
సద్యఏవ వయః ప్రాప్తిః మాతురేవ వయస్వినమ్ 31
పార్వతీదేవి కూడా రాక్షసులకు వరం ఇచ్చింది. వెంటనే గర్భప్రాప్తి. ఆ వెంటనే ప్రసవం. ఆ శిశువుకి తల్లితో సమమైన వయస్సు ఆ వెంటనే రావడం.
తత స్సుకేతో వరదాన గర్వితః
త్రియం ప్రభోః ప్రాప్యహరస్య పార్శ్వతః
చచార సర్వత్ర మహాసు మహామతిః
ఖగం పురం ప్రాప్య పురందరో యథా 32
పార్వతీ పరమేశ్వరులు కరుణించి వరమూ పురమూ ఇచ్చి పెద్దవానిని చేసిన ఆ రాక్షసుని పేరు సుకేతుడు. అలా వరం. గగన గమనమైనపురం శివునివల్ల పొంది గర్వించాడనడం ఆశ్చర్యంకాదు. ఇంద్రుడులాగా అంతటా ఎడతెరలేని ప్రయాణం చెయ్యసాగాడు.

ఇది 4వ సర్గ.

(స శేషం)



హాలవరం తాలూకాలోని కుంకాల పెదవాగు జలాశయ పథకం.

పశ్చిమ గోదావరిలో కొత్త సేద్యపు నీటిపథకాలు

ప్రసిమితో నిండే పశ్చిమ గోదావరి జిల్లాలో ఐదులక్షల ఎకరాలలో గోదావరి పశ్చిమ డెల్టా క్రింద, మరో లక్ష ఎకరాలలో కృష్ణాడెల్టా ఇతర సేద్యపు నీటి వనరుల క్రింద వరి పైరు వేస్తున్నారు.

ఆరు లక్షల పైచిలుకు ఎకరాలలో రెండు పంటలు కలిపి మ మూడు 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతూ రాష్ట్రం మొత్తం మీదనే పశ్చిమ గోదావరి జిల్లా అగ్ర స్థానంలో వుండటమేగాక, దక్షిణ భారత దేశానికే ధాన్యాగారంగా విలసిల్లుతున్నది.

ఈ జిల్లాలో ఇంకా వృధాగా వున్న భూమిని సాగులోకి తేవడానికి మరి కొన్ని క్రొత్త సేద్యపునీటి పథకాలను ప్రారంభిస్తున్నారు. వాటివివరాలు ఇవి.

కాళ్ళ మండలంలోని దొడ్డనపూడి, కాళ్ళ, శీసరి గ్రామాలకు చెందిన వీడు భూములకు కోనాలవల్లి చానల్‌నుండి నీటిపరవరా చేయుపథకం. ఈ పథకం క్రింద 2827 ఎకరాల భూమి సాగులోకి తేవాలని నిర్ధయించగా, ఇంతవరకు 2746-37 ఎకరాలు సాగులోకి వచ్చినవి.

నర్సాపురం, మొగల్తూరు మండలాలకు చెందిన లింగంబోయినచర్ల, ముత్యాలపల్లి, పేరుపాలెం వగైరా కోస్తా గ్రామాలకు చెందిన వీడు భూములకు నీటి సరవరా చేయుటకు, ఇందువల్ల 3263.34 ఎకరాల భూమి సాగులోకి తేవాలని అనుకోగా 2023.42 ఎకరాలు ఇంతవరకు సాగులోకి వచ్చినవి. ఇకపోతే లింగంబోయిన చర్ల రెండో విధగం, తూర్పు తాళ్ళ గ్రామాలకు నీటిని రామన్నపాలెం క్రొత్తదాగా పొడిగించబడిన కాలువనుండి సరవరా చేయుటకు ఉద్దేశించిన పథకం క్రింద 1315.25 ఎకరాలు సాగులోకి తేవడానికి నిర్ధయించి 284.16 ఎకరాలకి ఇంత వరకు నీటి సరవరా చేశారు.

భీమవరం మండలానికి చెందిన సర్వే కాని అటవీ భూములు సాగులోని తేవడానికి లుసరిమెయిన్ కాలువ నుండి నీటి సరవరా చేయుట. దీని క్రింద మూడు వేల ఎకరాలు సాగులోకి తేవాలని నిశ్చయించగా. 1621 ఎకరాలకు నీటి సరవరా చేశారు. అ దే విధముగా ఆకివీడు మండలానికి చెందిన కలువపూడి, తొండాడ గ్రామాలకు చెందిన రిజర్వు చేయని 7848 ఎకరాల అటవీ భూములను సాగులోకి తేవాలని నిర్ధయించగా, 6680 ఎకరాలకు నీటి సరవరా జరిగింది.

ఈ పథకాలన్నీ - గోదావరి డెల్టా ప్రాంతాలలోనివి కా గా, గోదావరి నది నుండి నీటిని పంపు చేసి మెరక భూములకు నీటి సరవరా చేసే ఎత్తిపోత పథకాలు కూడా ఆరంభించబడినవి.

కొవ్వూరు తాలూకాలోని పెంద్యాల పంపింగు పథకముక్రింద 6625 ఎకరాలు సాగులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకొని ఇంతవరకు 6446 ఎకరాలకు నీటి సరవరా చేయడం జరిగింది. గూటాల పంపింగు పథకం క్రింద 4555 ఎకరాలు సాగులోకి తేవాలని నిర్ధయించారు. 3892 ఎకరాలకు నీటి సరవరా జరుగుతున్నది.

వేగేశ్వరపురం పథకంక్రింద 5500 ఎకరాలకు 4700 ఎకరాలకు నీరు ఇస్తున్నారు. కుమారదేవం పథకం క్రింద 4650 ఎకరాలకు 4250 ఎకరాలకు నీటి సరవరా జరుగుతున్నది.

ఇదిగాక పెద తాడేపల్లి గ్రామంవద్ద ఏలూరు కాలువనుండి నీటిని ఎత్తిపోతల పథకంద్వారా వెయ్యి ఎకరాలకు సరవరా చేసేందుకు పరిశీలన జరుగుతున్నది.

25వేల ఎకరాలకు నీటి సరవరా చేయ ఉద్దేశించిన ఎర్రకాలువ జలాశయం నిర్మాణంలో వున్నది.

4.200 ఎకరాల గిరిజన భూముని సాగులోకి తెచ్చే జల్లేరు జలాశయం నిర్మాణం పూర్తి అయింది. కాలువల నిర్మాణం జరుగుతున్నది.

తుంబూరు ఆనకట్ట :

చింతలపూడి సమితికి చెందిన 3187 ఎకరాల సేద్యపు భూమికి సిద్ధంగా నీటి సరవరా చేయటమేగాక, మరో 4543 ఎకరాలకు 21 చెరువుల ద్వారా నీటి సరవరాచేయుటకు ఉద్దేశించిన తుంబూరు ఎడమ కాలువ పథకం 1971లో పూర్తి అయింది. అయితే కాలువ ముఖద్వారం వద్ద పరంగల్లు వి. డబ్ల్యు. డి అధికారులు కొంత ఎత్తున గోడ కట్టడంతో, నీటి సరవరా తగ్గిపోయింది. ఫలితంగా తమ భూములకు నీటి సరవరా లేకపోయినా, ఆయకట్టు రైతులు నీటి తీరువాను 1971నుండి చెల్లిస్తున్నారు.

చింతలపూడి ఎం. ఎల్. ఎ. శ్రీ కె. విద్యాధరరావు చేసిన కృషి ఫలితంగా చివరకు ఆ అడ్డుగోడ తొలగించడానికి ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

చింతలపూడి సమితికి చెందిన కోతుల కట్టు గ్రామంవద్ద ఎర్రకాలువకు ఒక అడ్డుకట్ట, సీతన్నపేట సమీపంలోని అప్పన్నకట్ట వద్ద, జీలుగుమిల్లి వాగుకు అడ్డుకట్ట, రుద్రకటరాము గూడెం వద్ద మేకలవాగుకు అడ్డుకట్ట నిర్మించాలని శ్రీ విద్యాధరరావు పంపిన ప్రతిపాదనలు ప్రభుత్వం ఆమోదించింది.

చిన్ననీటి పథకాలు

పశ్చిమగోదావరి జిల్లాలోని పూరిళ్ళు మెట్ట ప్రాంతాలలోని కొండ వాగులకు, సెలయేళ్ళకు అడ్డుకట్టలు కట్టి జలాశయాలు నిర్మించి, ఆ నీటితో భూములను సేద్యంలోకి తీసుకువచ్చి, చలు పథకాలు ప్రభుత్వ అనుమతి కోసం పేచి వున్నవి.

కొవ్వూరు తాలూకాలో మూడు పథకాలు, పోలవరం తాలూకాలో 16 పథకాలు, చింతలపూడి తాలూకాలో ఏడు పథకాలు ప్రతిపాదింపబడినవి.

మరో 14 గిరిజన, గిరిజనేతర సేద్యపు నీటి పథకాలు అధికారుల పరిశీలనలో వున్నవి. అందులో పోలవరం తాలూకా కంసాలికుంట గ్రామం వద్దకు 20 లక్షలతో గంగానమ్మ చెరువు నిర్మించాడు. కన్నావురం సమీపంలోని ఖండ్రిగగూడెం వద్ద కు 27 లక్షలతో చెరువు నిర్మించుట వగైరా పెద్ద వాగు పథకాలు కూడా వున్నవి.

ఇకపోతే జీలుగుమిల్లి, లోతువాగు, పరికలవాగు, జిన్నులంకోలు, పాలకుంట, రావవారిగూడెం, రాజానగరం చెరువు పథకాలు నిర్మాణం పూర్తై కాలువల నిర్మాణం జరుగుతున్నది.

ఈ పథకాలన్నీ పూర్తి అయినవాడు, డెల్టా ప్రాంతంతో సమానంగా, గిరిజన మెట్ట ప్రాంతాల భూములు కూడా పైరు నీరులతో కళకళలాడ గలవని ఆశించవచ్చును.

-మంత్రిప్రగడ శ్రీహరిరావు

నాకూ సినిమాలలో నటించాలని వుంది!

నేను "పల్లెపడుచు" డ్రామాలో నటిస్తున్నాను. నాకు రౌద్ర మరియు కామెడీ పాత్రలంటే యిష్టం. ఎత్తు 5 అడుగులు, స్వరంకూడాబాగుంటుంది. నేను రచయితని. నేను పాటలుకూడా వ్రాస్తాను

అల్లపర్తి రుద్రాణి శంకర్

అవనిగడ్డ (కృష్ణా)



1984లో యలమంచిలి తాలూకా నాటికల పరిషత్‌కు ఉత్తమ నటునిగా ఎన్నికైనాను. 1985లో విశాఖ జిల్లా యలమంచిలి తాలూకా కొత్తూరు నాటక పరిషత్‌లో ఉత్తమ దర్శక బహుమతి లభించింది.

హాస్య-కరుణ- భయానక పాత్రలు ఎక్కువగా పోషించాను. 1974లో పార్వతీపురంలో "సమాజం దానవిన్నదు" నాటిక వెంకన్న పాత్రకు ఉత్తమహాస్య నట బహుమతి లభించింది.

దాదరలను తొలగించి, సవ్యంచే పాత్రలు, ప్రబోధాత్మక పాత్రలు సినిమాలలో వేయాలని, నేటి సమాజ పరిస్థితులకు దగ్గరైనా కథలకు సంభాషణలు రాయాలని ఉంది.

—టి.ఎస్. ఆనంద్

డైరక్టర్ ఆఫ్ సుభాషిణి ఆర్ట్స్, యలమంచిలి, విశాఖజిల్లా- 531055

చిన్నతనంలో (8 సం॥ వయస్సులో) మహాభారతం నాటకంలో శ్రీకృష్ణుడిగాను, వండుగ సమయాల్లో పౌరాణిక సాంఘిక నాటకాలలో అర్జునుడిగాను, భీముడిగాను, విలన్‌గాను, సహాయ నటుడిగానుపాత్రలువేసి మెప్పుపొందాను. నేను వేసిన పాత్రలలో శాస్త్రిగారిపాత్ర, నారదుడిపాత్ర, డ్యాంక్ ఆఫీసర్ పాత్రలకు బహుమతులు వచ్చాయి.

—గోశిక ధనుంజయ్య

కేరాఫ్ రామస్వామి, 1-35చౌటుప్పల్ (నల్లగొండ జిల్లా)



స్కూల్లో నాటకములు వేసినాను. నా వయస్సు 18వ సంవత్సరము. ఎత్తు 6 అడుగులు.

-వై. రఘువీర్

కేరాఫ్ వై. వి. రామబ్రహ్మం, 10-167, ఏలూరు రోడ్డు, గుడివాడ (కృష్ణా)

జ్యోతిశ్శాస్త్ర సలహాలు!

* పూళ్ళనారాయణమూర్తి — రొయంపూడి
  విదేశ ప్రయాణం గూర్చి ఆలోచించవద్దు. చేస్తున్న వృత్తిలో పూర్వు పంచిదికాదు. 1984 నుండి రాహుదశా పంచిది కాదు.
* బి. ఎస్. ఆర్. లక్ష్మి — నరసరావుపేట
  గత రాహుమహాదశా వంధ్రాంతరంలో పెళ్ళుకపోతే 1986 మార్చి 21 నుండి వచ్చు గురుమహాదశా గుర్వంతరంలో 1989 లోగా విదేశ ప్రయాణావకాశం వుంది.
* ఎం. ఎస్. ఎస్ — విజయవాడ
  నుమారు 1985 చివరివరకు కేతుమహా దశ వుంటే ఈ దశలో విద్య పూర్తి కాదు. శుక్రమహాదశలో పూర్తి చేస్తారు.
* సంకా వణ్ముఖరావు — గుంటూరు
  లాటరీ టిక్కెట్లు కొని నష్టపోవద్దు.
* తణికెళ్ళ వెంకట దీక్షితులు — కాకినాడ
  ఇప్పుడు తాత్కాలికంగా ఉద్యోగం చేసినా 1987 మార్చి 7 నుండి వచ్చు రాహు మహాదశా బుధాంతరంలోనే స్థిరత్వం ఏర్పడుతుంది.
* డి. ఎస్. ఎస్. ఎస్. రావు — అమలాపురం
  1988 జూన్ 16 నుండి వచ్చు బుధ మహాదశ దాగుంటుంది. ప్రస్తుతం శని దశ సాధారణంగా వుంటుంది.
* ఎస్. వి. నాగేశ్వరరావు — నెల్లూరు
  గత సంవత్సరం ఉద్యోగం రాకపోతే ఏదైనా చిన్న వృత్తిని లేక చిన్న వ్యాపారాన్ని ఆశ్రయించడం మంచిది. శనిమహాదశ వరకు మార్గం గోచరించదు.
* జి. సుబ్బారాయుడు — దాసరపడుగు
  మీది జ్యేష్ఠ నక్షత్రం అయితే ఏరినాటి శని దాగా వుంది. తగిన శాంతి చేయండి. ప్రస్తుతం రాహు మహాదశ వుంటే ఏదైనా చిన్న వ్యాపారం చేయవచ్చును.
* టి. లక్ష్మి — గుంటూరు
  దశాశేషం వ్రాయలేదు. గత సంవత్సరంలో ఉద్యోగంలో అభివృద్ధి కలిగి వుండాలి. 1985 సెప్టెంబరు నుండి రాహు దశ బుధాంతరం వుంటే వివాహ విషయం 1986 వరకు ఆశతో ఉండవచ్చు. కుజ, కేతు శనులకు జపం చేయించడం మంచిది.
* చివుకుల సుబ్రహ్మణ్యం — నరసరావుపేట
  1985 ఫిబ్రవరి 13 నుండి బుధ మహాదశా రాహ్వంతరం ప్రారంభం, ఇది పంచిదికాదు. అన్ని విషయాలలో జాగ్రత్త చూపాలి. తగిన గ్రహశాంతి చేయడం మంచిది.
* ఎస్. వి. సుబ్రహ్మణ్యం — హిందూపురం
  దశాశేషం వ్రాయలేదు. 1986 ఆగస్టు వరకు రవి మహాదశ వుంటే ప్రభుత్వోద్యోగం వస్తుంది.
* ఎస్. నాగరాజ్ — గుంటూరు
  గురుదశ ఎలా వుందో శనిదశ కూడా అలాగే వుంటుంది. వ్యాపారం కలసిరాదు. ఉద్యోగం చేయవచ్చును.

—తొయ్యేటి భానుమూర్తి

గమనిక : తమకు తెలిసిన జాతకచక్రాలు వేసే రాగితంపై వేసి గ్రహాలు, నక్షత్రం, గ్రహ దశాశేషం, జననికాల వివరాలువ్రాసి పత్రికకూపను జతచేసి 55 పైసల కవరులో పంపాలి. సమాధానాలు వరుసక్రమంలో ప్రచురింపబడుతాయి.

'గంగాగౌరి' పాటలరికార్డింగ్

గత 10 సంవత్సరాలుగా విభిన్న దర్శకుల వద్ద దర్శకత్వపు శాఖలో అనుభవం గడించుచున్న పి. విజయ్ కుమార్ తొలిసారిగా మైత్రి ఆర్టు పిక్చర్స్ "గంగా గౌరి" చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. యీ కొత్త చిత్రం తాలూకా తొలిపాట రికార్డింగ్ నవంబర్ 7న ప్రసాద్ స్టూడియోస్ థియేటర్‌లో జరిగింది.

"బంతిపువ్వమ్మ పంచదుప్పటీ లీయమ్మ గూటి గువ్వమ్మ పొద్దుపొడిచెలేవమ్మ" రచయితగా చిత్రపరిశ్రమలో చాన్నాళ్లుగా వుంటూ అనేక చిత్రాలకు, కథలను

సినిమా వార్తలు

సమకూర్చుతూ మాటలువ్రాస్తున్న భరత్ కుమార్ పైపాటను వ్రాయగా కె. వి. మహాదేవన్ స్వరాలు సమకూర్చగా జేసుదాస్... వి. సుశీల పాడారు.

ప్యామిలీ సెంటిమెంట్‌తో దాటు థ్రిల్స్‌ని మిళితంచేసి భరత్‌కుమార్ వ్రాసిన యీ చిత్రంలో భరత్‌బాబు ముఖ్య పాత్రధారిగా మురళి, పూర్ణిమ, మాధురి, సుత్తివేలు యిప్పటికి ఎంపిక కాబడ్డ తారాగణం.

రాజమండ్రి, కోటిపల్లి, అమలాపురం ప్రాంతాల్లో యీచిత్రం జనవరిలో షూటింగ్ ప్రారంభమై రెండు షెడ్యూల్స్‌గా చిత్రనిర్మాణం జరుగుతుంది.

భరత్‌కుమార్, కె. వి. మహాదేవన్, కె. సుబ్రహ్మణ్యం. వి. శ్రీనివాసబాబు సాంకేతిక వర్గం. నిర్వహణ-పాటాలు రామారావు, నిర్మాత-పాటాలు రాజేశ్వరి.

హోగినికల్ లో "ఖైదీనాగమ్మ"

మాధవి "ఖైదీనాగమ్మ"గా ముఖ్య పాత్రను పోషిస్తున్న శ్రీ విజయ రాఘవేంద్రా మూవీస్ చిత్రం చివరిషెడ్యూల్ అక్టోబర్ 21 నుంచి నవంబర్ 5వరకూ హోగినికల్‌లో షూటింగ్ జరిగింది.

"జరిగిన యీ షెడ్యూలుతో చిత్రం చాల అవస్థగా మారినందుకు చింతిస్తున్నాను అన్నారు. ప్రారంభంలో ఏవిధంగా ఉన్నదో ఇప్పుడూ అలాగే ఉంచడం దురదృష్టకరం అన్నాడు. కనీసం ఈ సమస్యని. జిల్లాపరిషత్ పరిధిలో కూడ పరిష్కరించక పోవటం విచారకరం అన్నాడు.

శ్రీ గీట్ల జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ. తక్షణ అవసరంగా గోదావరిఖని పాఠశాలల అభివృద్ధి నిమిత్తం రు 50 లక్షలు ఖర్చుపెట్టాలని సంబంధిత అధికారులకు, ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

గోదావరిఖని కళాశాల కమిటి సమావేశం

గోదావరిఖని, నవంబరు 27 : గోదావరిఖని బాలికల కళాశాల హైస్కూల్ నిర్వహణా విధానంపై వివాదంగా మారిన విద్యాశాఖ గూర్చి కళాశాల కమిటి అధ్యక్షులు, పోషక కమిటి వారు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి కళాశాల కమిటి అధ్యక్షుడు శ్రీ గీట్ల జనార్దన్‌రెడ్డి మాజీ ఎం. ఎల్. సి. అధ్యక్షత వహించారు. బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ప్రభాకర్ నివేదిక సమర్పించారు.

హైస్కూల్ హెడ్‌మిస్ట్రెస్ మాట్లాడుతూ, ఉదయం షిఫ్ట్ నడపడం చాలకష్టంగా ఉన్నదన్నారు.

దీనిపై శ్రీ గీట్ల జనార్దన్‌రెడ్డి దానిని రద్దుచేయమని హామీఇచ్చారు.

నో పైడ్ ఏరియా కమిటి చైర్మన్, జీడిమంత్రి శ్రీమాతంగి సత్యయ్య మాట్లాడుతూ, నింగేటి వారు ఇచ్చిన ఈ కళాశాల, హైస్కూల్‌కు స్థలం. నవనాలు రాక రూపాయలు విలువ చేసేదిగా పేర్కొంటూ. కోటి రూపాయల వ్యవస్థ

జాతీయ సమైక్యత దినోత్సవం

హైదరాబాద్, నవంబర్ 27 : 32వ అఖిలభారత సహకారవారోత్సవాలలో రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ ఈ నెల 19వ తేదీన సమైక్యతాదినం పాటించింది మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. వి. ప్రసాద్ వరాకా విద్యార్థిణి చేశారు. డివ్యూటి జి. ఎం. శ్రీ ఆర్. దేశపాండే సందేశాలు చదివారు.

పాత తేదీలతో అక్రమ బదిలీలు

సిద్ధిపేట, నవంబరు 27 : మెదక్ జిల్లాపరిషత్తులో అక్రమ బదిలీలవలన ఉపాధ్యాయులు, విద్యార్థులు కలవరపడుతున్నారు. పరిషత్తు చరిత్రలో యిలాటి అక్రమ బదిలీలు గతంలో ఎన్నడూ జరగలేదని ఉపాధ్యాయ వర్గాల వారు విమర్శిస్తున్నారు.

రాజకీయనాయకుల సిఫార్సులతోపాటు ముడుపులు చెల్లించినవారికి కోరుకున్న స్థలానికి బదిలీలు జరుగుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జూలై 31 తరువాత ఎలాటి బదిలీలు చేయకూడదు. అందువల్ల పాత తేదీలతో బదిలీ వుత్తర్వులు వెలువడుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు.

ఈ అక్రమ బదిలీ వుత్తర్వులను పోస్టుద్వారా పంపితే తేదీలు సమోదు అవులాయనే భయంతో ముడుపులు చెల్లించి బదిలీలుచేయించుకున్న వ్యక్తులతోనే వారిని పంపుతున్నారని సిద్ధిపేట సమితి రాష్ట్ర టీచర్సు ఫెడరేషనుశాఖ ఆరోపించింది.

మల్కాజిగిరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ ఉపేంద్రా దాస్యులను ఆగస్టు నెలలో తొగుట్లకు బదిలీ చేశారు. ఉత్తర్వులపై జూలై 29వ తేదీవుంది. తిరిగి రెండునెలల తరువాత జూలై 31వతేదీ వున్న ఉత్తర్వులో ఆయనను కొత్తపల్లి గ్రామానికి బదిలీ చేశారు.

